TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 26 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . శుక్రవారం 12 డిసెంబర్ 2025 వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



## హైదరాబాద్‌కు మెస్సీ రాహుల్, ప్రియాంకకు

# సీఎం ఆహ్వానం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరారు. హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంటులో సీఎం మీడియాతో ముచ్చటించారు. ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారని తెలిపారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెస్సీ హాజరవుతున్నారని.. ముఖ్యమంత్రిగా ఉన్నాను కాబట్టి తనను కూడా ఒక అతిథిగా పిలిచినట్లు చెప్పారు. తాను కూడా ఒక అతిథిగానే ఆ కార్యక్రమానికి హాజరవనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.ఒక ప్రముఖ క్రీడాకారుడు హైదరాబా ద్‌కు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నామని తెలిపారు. మెస్సీ కార్యక్రమానికి రావాలని కాంగ్రెస్




అగ్రనేతలు రాహుల్, ప్రియాంక గాంధీలను కోరానని.. అలాగే ఢిల్లీలో కలిసిన అందరినీ ఆ కార్యక్రమానికి ఆహ్వానించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఈరోజు ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. ఆపై ఢిల్లీ పర్యటనను ముగించుకుని సీఎం హైదరాబాద్‌కు పయనమయ్యారు.

## కొత్త దిశలో భారత్, ఇటలీ సంబంధాలు


**న్యూ ఢిల్లీ :** భారత ప్రధాని నరేంద్ర మోదీతో ఇటలీ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఆంటోనియో తజానీ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపరిచే దిశగా కీలక చర్చలు జరిపారు. మూడు రోజుల భారత్ పర్యటనలో ఉన్న తజానీ, మోదీతో జరిగిన సమావేశం చాలా సానుకూలంగా సాగిందని పేర్కొన్నారు. ఈ మేరకు తజానీ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి వివరాలు వెల్లడంచారుతజానీ చెప్పిన వివరాల ప్రకారం, ఇండియా మిడిల్ ఈస్ట్ యూరప్ ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్ట్‌పై విశేష చర్చ జరిగింది. మధ్య ప్రాచ్యంలో పరిస్థితులు ఇటీవల మెరుగుపడటంతో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగేందుకు అనుకూల సమయం అందిందని ఆయన అభిప్రాయపడ్డారు. "ఇప్పుడు కాల్పుల విరమణకు అవకాశాలు పెరిగాయి. ఇది ప్రగతికి సహకరిస్తుంది. భారత్, ఇటలీ ఈ ప్రాజెక్ట్ కోసం ముందువరుస లో పనిచేస్తున్నాయి" అని తజానీ తెలిపారు.భారత్ పాత్ర కీలకం రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత్ తీసుకునే మధ్యవర్తిత్వ పాత్రను తజానీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఉక్రెయిన్‌కు శాంతి చర్చలు సాధ్యమవ్వాలంటే రష్యా ఒప్పందం వైపు కదిలేలా చేయడంలో భారత్ పాత్ర అత్యంత కీలకం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ అంశంపై ప్రధాని మోదీతో లోతైన చర్చ జరిగింది. అంతేకాక, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ తరఫున 2026లో భారత ప్రధాని మోదీ ఇటలీ పర్యటించాలని తజానీ అధికారిక ఆహ్వానం అందించారు.భారత్ ఇటలీ జాయింట్ యాక్షన్ ప్లాన్ 2025%-%2029 పై సమీక్షమోదీ ఈ సమావేశం వివరాలను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ %శ% లో పంచుకున్నారు. "ఇటలీ ఉప ప్రధాని ఆంటోనియో తజానీతో మంచి భేటీ జరిగింది. రెండు దేశాలూ జాయింట్ స్ట్రాటెజిక్ యాక్షన్ ప్లాన్



2025 2029 అమలులో వేగంగా ముందుకు వెళ్తున్నాయి" అని ఆయన పేర్కొ న్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, పరిశోధన, రక్షణ, అంతరిక్ష సహకారం, కనెక్టివిటీ, కౌంటర్-టెరరిజం, విద్య, ప్రజల మధ్య సంబంధాలు విభాగాల్లో రెండు దేశాలు వేగవంతంగా పురోగతి సాధిస్తున్నట్లు మోదీ తెలిపారు.విదేశాంగ మంత్రి జైశంకర్‌తో కూడా చర్చలుతజానీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ ఢోబాల్?, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌లతో కూడా భేటీ అయ్యారు. జైశంకర్ %శ% లో పోస్టు చేస్తూ, "రాజకీయాలు, రక్షణ, టెక్నాలజీ, ఇన్నోవేషన్, సముద్ర భద్రత, మొబిలిటీ, స్పేస్ మరియు వాణిజ్యం వంటి పలు రంగాల్లో జాయింట్ యాక్షన్ ప్లాన్ పురోగతిని సమీక్షించాం" అని తెలిపారు. అన్నారు. ఇటలీతో కలిసి ఉగ్రవాద ఫండింగ్‌ను అరికట్టే చర్యల్లో భారత్ ముఖ్య భాగస్వామి అని జైశంకర్ తెలిపారు. ఇటీవలి దిల్లీలో జరిగిన ఉగ్రదాడి ఘటనపై ఇటలీ తెలిపిన ఐక్యతకు ధన్యవాదాలు తెలిపారు.

### అఖండ - 2 మేకర్స్‌కి మరో ఎదురు దెబ్బ

### హైకోర్టులో కేసు



**హైదరాబాద్ :** నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ 2: తాండవం' మూవీ రిలీజ్ డేట్ ఏ మూహూ ర్తంలో ప్రకటించారో కానీ.. వరుసగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. తాజాగా ఈ మూవీకి హై కోర్టు మరో షాక్ ఇచ్చింది. మరికొన్ని గంటల్లో మూవీ రిలీజ్ కావాల్సి ఉండగా.. ప్రీమియం షోకు ధరల పెంపుపై ప్రభుత్వ జీవోను హైకోర్టు సస్పెండ్ చేసింది. అంతే కాదు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు, సినీ నిర్మాణ సంస్థకు నోటీ సులు జారీ చేసింది. తదుపరి విచారణ వాయిదా వేసింది. ఇటీవల రేవంత్ సర్కార్ స్పెషల్ షోతో పాటు టికెట్లు ధరలు పెంచు తూ జారీ చేసిన జీవోను కోర్టు రద్దు చేసింది.

## రోల్ మోడల్ అంటే బీసీ లను మోసం చేయడమేనా,రాహుల్ గాంధీ?

**42 శాతం బీసీ లకు అమలు చేశాం" అన్నారు౹ మరి ఆ అమలు ఎక్కడ? కాంగ్రెస్‌కు నిజాయితీ ఉంటే,42 శాతం హామీని అన్ని ఎన్నికల్లో అమలు చేయాలి.**

**కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలులోకి తేవాలి.**

**మహారాష్ట్ర,బిహార్ ఎన్నికల్లో బీసీ లను మోసం చేసిన కాంగ్రెస్౹ ఇప్పుడు మళ్లీ అదే తీరును కొనసాగిస్తోంది.**

**బీసీలకు పంగ నామం పెట్టారంటూ మండిపడ్డ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్.**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 11 (నిజాయితి) :** బీసీ లను నయవంచన చేసిన రేవంత్ రెడ్డి ని కొనసాగిస్తే, ఆ కుట్రలో రాహుల్‌కు భాగస్వామ్యం ఉన్నట్టేనని,మహారాష్ట్ర,బిహార్ ఎన్నికల్లో బీసీ లను మోసం చేసిన కాంగ్రెస్౹ ఇప్పుడు మళ్లీ అదే తీరును కొనసాగిస్తోందని ఘాటుగా విమర్శించారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్...బీసీల ఆగ్రహంతో ఢిల్లీ లోని ఏఐసీసీ హెడ్ క్వార్టర్ వద్ద ఉద్రిక్తత, ఏఐసీసీ ఇందిరా భవన్ ముట్టడించిన బీసీ లు...న్యూఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయాన్ని బీసీ నేతలు ముట్టడించారు.బీసీ నేతలు కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు.దేశంలో కుల సర్వే చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని రాహుల్ చెప్పారు.మరి ఆ సర్వే లెక్కలు ఉన్నప్పటికీ బీసీ రిజర్వేషన్లు తగ్గాయి ఎందుకో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఢిల్లీ లోని ఏఐసీసీ కార్యాలయం ముట్టడించారు.తెలంగాణలో బీసీ లకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి స్థానిక ఎన్నికలను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తప్పించాలని,బీసీ లకు ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం ద్వారా ఏఐసీసీ తన నిజాయితీని రుజువు చేసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా రుషి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు."42 శాతం బీసీ లకు ఇస్తామని రెండేళ్లు డ్రామా నడిపారని తీవ్రంగా మండిపడ్డారు.ఇప్పుడు చేతులెత్తేయడం మోసం,దగా,నయవంచన" అని అరుణ్ అన్నారు.రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగేందుకు నైతిక హక్కు లేదని ఆయన పేర్కొన్నారు.బీసీల విషయంలో రాహుల్ గాంధీకి నిజాయితీ ఉంటే వెంటనే రేవంత్ రెడ్డి ని తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.గురువారం బీసీ లు పెద్ద సంఖ్యలో ఢిల్లీ లోని ఏఐసీసీ కార్యాలయానికి చేరుకుని ముట్టడి నిర్వహించారు.బీసీ డిమాండ్ల నినాదాలతో ప్రాంతం మార్మోగింది.ముట్టడి కారణంగా అక్కడ ఉద్విగ్న పరిస్థితి నెలకొందన్నారు.బీసీ నేతలు కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది.ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ...ఇది ఆరంభం మాత్రమే.బీసీ లను కాంగ్రెస్ మోసం చేసిన దానికి బాధ్యత తప్పదు అన్నారు.జనవరిలో పెద్ద ఎత్తున జన సమీకరణతో 10 జనపథ్ వద్ద ముట్టడి చేస్తామని ప్రకటించారు.బీసీ ల డిమాండ్లు అమలయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు.

"రాష్ట్రంలో అధికారానికి రావడానికి బీసీలకు అనేక హామీలు ఇచ్చారు.కానీ, అలాంటి బీసీలకు పంగ నామం పెట్టారని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చాక తోండి చెయ్యి చూపారు.హామీలు అన్నీ తుంగలో తొక్కారని ఆగ్రహం చెందారు.ఇది ప్రజాస్వామ్యాన్ని ఖుని చేయడం వంటిదేనన్నారు.బీసీ లను మోసం చేసిన కాంగ్రెస్ భరతం పడతాం" అని అరుణ్ కుమార్ హెచ్చరించారు.ఈ ముట్టడిలో తదితర నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### తెల్కపల్లి మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్‌గా ఎన్నికైన కొమ్ము చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపిన జై జవాన్ జై కిసాన్ ఫౌండేషన్ అధ్యక్షులు



**తెల్కపల్లి, డిసెంబర్ 11 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీకి 1600 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందిన కొమ్ము చంద్రశేఖర్ (ఎల్ఐసి శేఖర్) కు జై జవాన్ జై కిసాన్ ఫౌండేషన్ అధ్యక్షులు, మాజీ ఆర్మీ జవాన్ బండారు సుధాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరచిన కొమ్ము చంద్రశేఖర్‌కు తమ సంస్థ నుంచి పూర్తి సహాయ సహకారం అందించి వెన్నంటి ఉండి గెలిపించుకున్నందుకు సంతోషంగా ఉందని సుధాకర్ పేర్కొన్నారు. తెల్కపల్లి పట్టణ అభివృద్ధి కోసం కొమ్ము చంద్రశేఖర్ తయారు చేసుకున్న ప్రణాళికాబద్ధమైన విధానాలతో పాలన కొనసాగిస్తాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెల్కపల్లి లోని పారిశుద్యం, ప్రాథమిక విద్య, గ్రంథాలయ పరిస్థితులు, పచ్చదనం పరిరక్షణ, ఆటస్థలాల కేటాయింపు తదితర అన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని మరియు ప్రభుత్వ స్థలాలు, గ్రామపంచాయతి స్థలాలు చంద్రశేఖర్ హయాంలో రక్షింపబడతాయని సుధాకర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో ఎన్నికలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 11 (నిజాయితి) :**

నాగర్‌కర్నూల్ జిల్లాలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎలక్షన్ లో భాగంగా మొదటి విడతలో 06 మండలాలలో 140 గ్రామ పంచాయతీ లో మరియు 1118 వార్డు మెంబర్స్ కీ ఎలక్షన్స్ జరుగుతున్నాయి, కావున జిల్లా ఎస్పీ గారు తేలకపల్లి మండలంలో తెలకపల్లి



గ్రామపంచాయతీ రాకుండా గ్రామపంచాయతీ గౌరిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పెద్దూరు గ్రామపంచాయతీ ఆలేరు మరియు వట్టిపల్లి గ్రామపంచాయతీ తో పాటు వట్టిపల్లి బోరబండ తండా , పెద్దపల్లి గ్రామపంచాయతీ లు మరియు తాడూర్ మండలంలో మండలంలో తాడూరు గ్రామపంచాయతీ, గుంత కోడూరు గ్రామపంచాయతీ, మేడి పూర్ గ్రామపంచాయతీ పోలింగ్ తోపాటు ఇంకా కొన్ని పోలింగ్ స్టేషన్లలకు వెళ్లి ఎన్నికలు జరుగుతున్న విధానాన్ని మరియు బందోబస్తులో ఉన్న పోలీసు సిబ్బందికి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వేచ్ఛ వాతావరణంలో ఓటు కల్పించే విధంగా చూసుకోవాలని అలాగే ఓటింగ్ పూర్తి అయిన తర్వాత కౌంటింగ్ అయ్యి బ్యాలెట్ బాక్సులు డిపాజిట్ చేసే వరకు వెంబడే ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని పలు సూచనలు సలహాలు చేయడం జరిగింది.

### కొండా సురేఖకు నాన్ బెయిలబుల్

## వారెంట్ జారీ



**హైదరాబాద్, డిసెంబర్ 11:** తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖపై నాంపల్లిలోని ప్రత్యేక కోర్టు గురువారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో మంత్రి కొండా సురేఖపై ఈ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అనంతరం ఈ కేసు విచారణను వచ్చే ఏడాది ఫిబ్రవరి 5వ తేదీకి నాంపల్లి ప్రత్యేక కోర్టు వాయిదా వేసింది.

TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితీ https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# డబుల్ బెడ్రూం పథకం డమ్మీ పథకం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, డిసెంబర్ 11 (నిజాయితీ) :**
పేద ప్రజలను మభ్య పెట్టేందుకు డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం చూపించి, ఎవరికి ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వలేదని, డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం ఓ డమ్మీ పథకం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు . మహబూబ్‌నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలంలోని ముని మోక్షం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రామేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశం కోసం 23 సంవత్సరాలు తన అమూల్యమైన సేవలను అందించిన మాజీ సైనికుడు రామేశ్వర్ రెడ్డి, ఇప్పుడు ముని మోక్షం గ్రామానికి రక్షణగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. గ్రామ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేసే వ్యక్తిగా ఆయనను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా క్షేమమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం వెనుక ఉన్న దృక్పథాన్ని వివరించారు. మహిళలు బస్సు టికెట్ కొనుకునే స్థితి నుంచి బస్సుల ఓనర్లుగా మారే స్థాయికి తీసుకెళ్లిన దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. అలాగే వడ్డీ లేని రుణాలు, మహిళా పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించే చర్యలు రాష్ట్రంలో వేగంగా అమలవుతున్నాయని అన్నారు. గత పది సంవత్సరాల పాటు



ఒక్క రేషన్ కార్డు కూడా బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చామని, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో వారి ఆత్మగౌరవాన్ని పెంచామని ఆయన గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు జరుగుతుందని, రాబోయే ఏప్రిల్‌లో మరో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నాయని వెల్లడించారు. ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్‌ను అందిస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ముని మోక్షం గ్రామ అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే యువకుడు , మాజీ సైనికుడు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రామేశ్వర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపి ంచాలని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, నాయకులు నవనీత , మైత్రి యాదయ్య, జె.వెంకటయ్య, శారద, అజ్మత్ అలి, కృష్ణయ్య పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అమ్రాబాద్, డిసెంబర్ 11 (నిజాయితీ) :** అమ్రాబాద్ మండలం తీర్మలాపూర్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడిని టిపిసిసి ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా గెలిచిన కుమ్మరి ముద్దుబిడ్డకు శుభాకాంక్షలు

**- రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు**



**మధిర, డిసెంబర్ 11 (నిజాయితీ) :**
శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం మధిర నియోజకవర్గం మరియు మధిర మండల అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మన కుమ్మరి ముద్దుబిడ్డ సిలువేరు బుచ్చి రాములు గారు వారి సతీమణి సిలువేరు పూర్ణమ్మ గారు, ఈరోజు మధిర నియోజకవర్గం మాటూరుపేట గ్రామం, కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచిగా భారీ నుండి అతి భారీ మెజార్టీతో 930 కి పైగా మెజార్టీతో గెలవడం జరిగినది. మాటూరు పేట గ్రామ ప్రజలకు మన అభ్యర్థికి సపోర్ట్ చేసిన మీడియాకు పెద్దలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏడుకొండల వెంకటేశం, మరియు జిల్లా సభ్యులు సిలువేరు జనార్ధన,మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్, గుమ్మడిదల వెంకట్ నారాయణ, దరిపల్లి వీరబాబు, గీతా ,కోదూరు కిరణ్, రమాదేవి, లక్ష్మీపతి, భిక్షమయ్య, వేలాద్రి, స్వామి, హరీష్, హరినాథ్, సోమనపల్లి వెంకన్న, వెంకటరమణ, బ్రహ్మయ్య, అభినందనలు తెలపడం జరిగినది .

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

**- ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే**
**- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి**

**మిడ్జిల్, డిసెంబర్ 11 (నిజాయితీ) :**
గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి తెలిపారు. గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో గ్రామాలకు అధిక నిధుల మంజూరు చేయించుకుని ప్రభుత్వం తరపున కోట్ల రూపాయలు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్ల హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్



ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు జారీ చేశామని తెలిపారు. అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో పేదవారి ఇంటి కల నెరవేరిందని వారు తెలిపారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి గ్రామాలను అభివృద్ధి దిశగా మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు అభ్యర్థి ఎడ్ల శంకర్, మాజీ ఎంపిటిసి గౌస్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, బరిగెల వెంకటయ్య, సంపత్ కుమార్, బాలయ్య, దానియేలు, నరేందర్ రెడ్డి, జహంగీర్, చంద్రమౌళి, రామ్ గౌడ్ , వెంకటయ్య, కృష్ణ, పర్వతాలు, శ్రీనివాసులు, లక్ష్మారెడ్డి,రమేష్, రహీం, బాల స్వామి, ఉస్మాన్, మన్యం, కృష్ణ , జంగయ్య, తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అమ్రాబాద్, డిసెంబర్ 11 (నిజాయితీ) :**
అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మద్దతుతో మరి యు సిబిఎం ట్రస్టు చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధమ్మ ఆశీస్సులతో, అమ్రాబాద్ మండలం మాధవనిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దాసరి స్వరాజ్య లక్ష్మీ ఎన్నికల ప్రచారంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "ఈ స్థానిక ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన, మన గల్లీ సమస్యలు తెలిసిన,మీలో ఒకరైన మాదవనిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి దాసరి స్వరాజ్య లక్ష్మి గారిని మీకు పరిచయం చేయడానికి వచ్చాను.మీ ఎమ్మెల్యేగా, ఈ ప్రాంత అభివృద్ధికి నా శక్తియుక్తులన్నీ ధారపోస్తున్నాను కానీ, అభివృద్ధిని మీ ఇంటి దాకా తీసుకెళ్లాలంటే, నాకు బలమైన తోడు కావాలి. ఆ తోడే మన మాధవానిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి దాసరి స్వరాజ్యలక్ష్మి గారిని,ఉంగరం గుర్తుకు వార్డు మెంబర్లుకు, ఓటు వేసి ఈ నెల 17.తేది నాడు ఓటు వేసి గెలిపించమని మీ ముందుకు వచ్చాను




ఓటు వేసి గెలిపించండి" అని గ్రామ ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, మేధావులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# పాక్సో కేసులో నిందితుడికి 11 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.21,000 జరిమానా




**మహబూబాబాద్, డిసెంబర్ 11 (నిజాయితీ) :**
మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో 2023లో నమోదైన పాక్సో కేసులో నిందితుడికి ప్రత్యేక పాక్సో కోర్టు 11 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.21,000 జరిమానా విధిస్తూ కీలక తీర్పు ఇచ్చింది. బాధిత బాలిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, సంబంధిత ఐపిసి సెక్షన్లు మరియు పాక్సో చట్టం కింద విస్తృత దర్యాప్తు చేపట్టారు. ఆధారాలు, వైద్య నివేదికలు, సాక్ష్యాలను సేకరించి చార్జ్‌షీట్‌ను త్వరితగతిన కోర్టులో సమర్పించారు. దర్యాప్తు బృందం, ప్రాసిక్యూషన్ విభాగం, కోర్టు లైజన్ యూనిట్ సమన్వయంతో కేసు వేగంగా విచారణ దశకు చేరగా, అందుబాటులో ఉన్న సాక్ష్యాలను పరిశీలించిన ప్రత్యేక న్యాయస్థానం నిందితుడికి శిక్షను ఖరారు చేసింది.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,"చిన్నారుల భద్రత విషయానికి పోలీస్ శాఖ సున్నా సహనం విధానంతో పని చేస్తోంది. ఫోక్సో కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు ఖాయం చేయడానికి అవసరమైన అన్ని చట్టపరమైన చర్యలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాం" అని తెలిపారు.
కేసు విచారణలో పాత్ర వహించిన అధికారులను ఆయన అభినందించారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం" : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**హన్వాడ, డిసెంబర్ 11 (నిజాయితీ) :**
మహబూబ్‌నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలంలోని ఇబ్రహింబాద్ గ్రామంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అంజిలయ్యకు మద్దతుగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ, ఇబ్రహింబాద్ గ్రామం సమగ్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అంజిలయ్య ను మరియు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించడం అత్యవసరం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గడపకు సంక్షేమం చేర్చే విధంగా పథకాలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఆర్టీసీ బస్‌లలో ఉచిత బస్ ప్రయాణం, రైతులకు రుణమాఫీ, అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో గ్రామానికి మరింత అభివృద్ధి తీసుకురా వాలంటే అంజిలయ్య గెలుపునకు ప్రజలు ఒకటిగా నిలబడి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.మహిళల శక్తి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు గత ప్రభుత్వం రద్దు చేసిన వడ్డీలేని రుణాలను, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మళ్లీ ప్రారంభించిందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేసే దిశగా పథకాలు అందిస్తున్నామని అన్నారు. అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. ఇబ్రహింబాద్ గ్రామాన్ని ఇందిరమ్మ ఇండ్ల కోసం పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి, కుల%-%మతాలకు,



పార్టీలకు అతీతంగా అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో ఇల్లు లేని ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. చివరగా గ్రామ ప్రజలందరూ ఏకమై అంజిలయ్య ను సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, మారేపల్లి సురేందర్ రెడ్డి, మైత్రి యాదయ్య, గంగిరెడ్డి, సంజీవరెడ్డి , కృష్ణారెడ్డి, పల్లెమోని యాదయ్య, మహమ్మద్ రియాజ్, చందు, పాల్గొన్నారు.

# భారీ మెజారిటీతో గెలిచిన జిల్లెల శ్రీదేవి

**- శుభాకాంక్షలు తెలిసిన పిఏసిఎస్ డైరెక్టర్**




**తెల్కపల్లి, డిసెంబర్ 11 (నిజాయితీ) :**
భారీ మెజారిటీ సాధించిన శ్రీమతి శ్రీదేవికి స్థానిక పిఏసిఎస్ డైరెక్టర్ రాజమహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని చిన్న గ్రావ ం దాసుపల్లి సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన శ్రీమతి జిల్లెల్ల శ్రీదేవి రాజేందర్ రెడ్డి 215 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు.

# ప్రభాకర్ రావుకు షాక్ ఇచ్చిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 11:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. శుక్రవారం పోలీసుల ముందు సరండర్ కావాలని ప్రభాకర్ రావును జస్టిస్ బి.వి. నాగరత్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ (సిట్) ముందు హాజరు కావాలని ఆయనకు స్పష్టం చేసింది. ఏసీపీ వెంకటగిరి ముందు హాజరుకావాలని ప్రభాకర్ రావుకు సూచించింది. విచారణ సమయంలో ఆయనను ఎటువంటి టార్చర్ చేయవద్దంటూ సిట్ అధికారులకు సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఈ కేసు విచారణను వచ్చే శుక్రవారం పర్యవేక్షించనున్నట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం వెల్లడించింది. కస్టడీ సమయంలో ప్రభాకర్ రావుకు ఇంటి నుంచి భోజనాన్ని తీసుకు వెళ్లేందుకు న్యాయస్థానం అనుమతించింది. మరో వైపు ఈ కేసులో 14 రోజుల పాటు ప్రభాకర్ రావును విచారణకు అనుమతించాలని సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు బెయిల్ రద్దు చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపి ంది. ఈ కేసును గురువారానికి వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై గతనెల.. నవంబర్ 18వ తేదీనే వాదనలు జరగాల్సి ఉంది. కానీ ప్రభాకర్ రావు తరపు న్యాయవాది అందుబాటులో లేరు. దాంతో ఈ పిటిషన్‌పై విచారణ పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. చివరగా ఈ రోజు.. అంటే గురువారం ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక ఆధారాలను ప్రభాకర్ రావు ధ్వంసం చేశారంటూ సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. డిజిటల్ ఎక్విప్‌మెంట్, పాస్ వర్డ్ ఇవ్వకుండా విసిగించడంతోపాటు విచారణకు ఆయన ఏ మాత్రం సహకరించ లేదని ప్రభుత్వం తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టుకు తమ వాదనల ద్వారా వినిపించారు. దీంతో ఫోరెన్సిక్ నిపుణుల ముందు ఐ క్లౌడ్, పాస్ వర్డ్ రీసెట్ చేయాలని గత విచారణలో ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం విదితమే. ఇది జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీల నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు అగ్రనేతల నేతలపై ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇదే విషయాన్ని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కీలక నేతలు సైతం పలుమార్లు వివిధ వేదికల మీద ఆరోపించారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో.. కాంగ్రెస్ పార్టీకి ఓటరు పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఫోన్ ట్యాపింగ్ అంశంపై వాస్తవాలు వెలికి తీయాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్)ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్‌లో కీలకంగా వ్యవహరించిన పలువురు ఉన్నతాధికారులను సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. దాంతో ఫోన్ ట్యాపింగ్ జరిగింది వాస్తవమని వారు ధృవీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉన్నతాధికారులను అరెస్ట్ చేశారు. అత్యంత కీలకంగా వ్యవహరించిన ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. ఆయనను భారత్‌కు రప్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పలు ప్రయత్నాలు చేసింది. ఈ విషయం తెలుసుకున్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు.. సిట్ అధికారులు తనను అరెస్ట్ చేయకుండా ఉండాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రభాకర్ రావును ముందస్తు అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు గ్రామాలలో మంచి ఆదరణ



**బిజినపల్లి, డిసెంబర్ 11 (నిజాయితీ) :** గురువారం బిజినపల్లి మండలం కారుకొండ, కారుకొండ తండా,పాలెం , ఖానాపురం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించిన స్థానిక శాసనసభ్యులు డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్నా అది కేవలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వల్లనే అవుతుందని, ఇందుకుగాను గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను మరియు వార్డు సభ్యులను మంచి మెజారిటీతో గెలిపించాలని ఆయా గ్రామాల ప్రజలను కోరడం జరిగింది. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# ఇద్దరు ఐఏఎస్ అధికారులకు తెలంగాణ హైకోర్టు నోటీసులు




**హైదరాబాద్, డిసెంబర్ 11:** సమాచార హక్కు చట్టం కింద అడిగిన వివరాలను అందించడంలో ఆలస్యం చేయడమే కాకుండా.. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా బేఖాతరు చేశారనే ఆరోపణలపై ఇద్దరు కీలక అధికారులకు న్యాయస్థానం సంచలన నోటీసులు జారీ చేసింది. వడ్డం శ్యామ్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి భీమపాక నగేశ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. పిటిషనర్ తాను అడిగిన ఆర్టీఐ సమాచారాన్ని అధికారులు ఇవ్వలేదని.. ఈ విషయమై హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చినా అవి అమలు కాలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఆర్టీఐ అప్పీలేట్ అధికారులుగా వ్యవహరించిన అప్పటి జీహెచ్ఎంసీ కమిషనర్ కె. ఇలంబర్తి, ప్రస్తుత జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ లకు కోర్టు నోటీసులు ఇచ్చింది. వీరు ఇద్దరూ ఐఏఎస్ ( అధికారులు కావడం గమనార్హం. కోర్టు ఆదేశించినప్పటికీ.. ఆర్టీఐ చట్టం కింద సమాచారం ఇవ్వడానికి ఎందుకు ఇబ్బంది ఏర్పడుతోందని న్యాయమూర్తి ప్రభుత్వం తరపు లాయర్‌ను నిలదీశారు. అధికారుల ఈ తీరు పరిపాలనా నిర్లక్ష్యానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. సదరు ఐఏఎస్‌లపై కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోకూడదో జనవరి 26 లోపు వివరణ ఇవ్వాలని ధర్మాసనం స్పష్టం చేసింది. అంతే కాకుండా.. చేసిన తప్పుకు ఒక్కొక్కరిపై రూ. 10 వేల వరకు జరిమానా విధించాల్సి ఉంటుందని కూడా హెచ్చరించింది. కేసు విచారణను జనవరి 26కు వాయిదా వేసిన ధర్మాసనం.. ఆ తేదీ లోపు తప్పనిసరిగా అధికారులు తమ కౌంటర్‌ను దాఖలు చేయాలని.. లేదంటే వారి అఫిడవిట్లను తామే స్వీకరిస్తామని ఆదేశించింది. సామాన్య ప్రజలు తమ హక్కుల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పుడు.. అధికారులు కోర్టు ఆదేశాలను పాటించకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో విమర్శలకు తావిస్తుంది. ఈ ఆదేశాలు అధికారులలో జవాబుదారీతనం, ఆర్టీఐ చట్టం అమలు పట్ల మరింత చిత్తశుద్ధిని పెంచుతాయని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ప్రచారంలో పాల్గొన్న

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి**



**మహబూబ్‌నగర్, డిసెంబర్ 11 (నిజాయితీ) :** గురువారం మహబూబ్‌నగర్ నియోజకవర్గం హన్వాడ మండలం షేక్ పల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొట్టు శ్రీను గెలుపు కోసం ప్రచారంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి పాల్గొనడం జరిగింది. వారితో పాటు డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మహుతి చేసుకుంటా: ఎమ్మెల్యే



**హైదరాబాద్, డిసెంబర్ 11:** తాను ఎలాంటి కబ్జాలకు పాల్పడ లేదని. తానేంటో ప్రజలకు తెలుసునని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఏబీఎన్ మాట్లాడుతూ.. ఐడీపీఎల్ భూముల కబ్జాపై తనపై ఇద్దరు నేతలు అసత్య ప్రచారం చేయిస్తున్నారని మండి పడ్డారు. ఆ భూముల్లో నివాసం ఉంటున్న పేదల జోలికి వెళ్తే ఆత్మాహుతి చేసుకుంటానని ఆయన హెచ్చరించారు. సదరు భూముల్లో తాను గజం జాగా కబ్జా చేశానని నిరూపిస్తే.. తాను జైలుకెళ్లేందుకు సిద్ధమని చెప్పారు. రూ. 4 వేల కోట్ల విలువైన భూ వివాదంపై లోతుగా దర్యాప్తు చేయాలని ఈ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా పాల్పడుతున్నారని తాను గతంలోనే చాలా సార్లు ఫిర్యాదు చేశానని ఆయన గుర్తు చేశారు. అక్కడ స్థానికంగా ఉంటున్న ఇంద్రనగర్ 70 ఏళ్ల క్రితం ఏర్పడిందని తెలిపారు. అక్కడ నివసిస్తున్న ప్రజల కోసం డ్రైనేజీ, రహదారుల సౌకర్యం కల్పించాలంటూ జీహెచ్ఎంసీ నుంచి గతంలో నిధులు తీసుకొచ్చానని వివరించారు. అయితే ఐడిపిఎల్ ఉద్యోగులను తాను బెదిరించాననేది పూర్తిగా అవాస్తవమని ప్రకటించారు. ఈ ఆరోపణలను తాను పూర్తిగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఇంతకీ ఏం జరిగిందంటే. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. రాష్ట్రవ్యాప్తంగా జనం బాట పేరుతో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను ఆమె ప్రస్తావిస్తున్నారు. అలాగే తాజాగా కూకట్‌పల్లిలో ఆమె జనం బాట చేపట్టారు. ఈ సంద ర్భంగా స్థానిక సమస్యలను ఆమె ప్రస్తావించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాధవరం కృష్ణారావుపై కవిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బుధవారం ప్రెస్ మీట్ పెట్టి ఎమ్మెల్యే కృష్ణారావు కాస్తా ఘాటుగా స్పందించారు. దాంతో ఎమ్మెల్యే కృష్ణారావుపై జాగృతి నేతలతోపాటు అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. ఆధారాలతో సహా అన్ని విషయాలు బయటపెడ తానంటూ కవిత స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పై విధంగా స్పందించారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 11 (నిజాయితీ) :**
గురువారం సర్పంచ్ ఎన్నికల సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఈరోజు ఉదయం నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కంకణాల తుకారాం రెడ్డి మరియు పార్టీ బలపరిచిన వార్డు నంబర్లను అధిక మెజారిటీతో గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన గ్రామ ప్రజలను కోరడం జరిగింది. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

# నాన్ బెయిలబుల్ వారెంట్‌పై కొండా సురేఖ రియాక్షన్



**హైదరాబాద్, డిసెంబర్ 11:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం దావా కేసులో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయినట్లు తనపై జరుగుతున్న ప్రచారంపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందించారు. కొన్ని పత్రికలు, ఛానళ్లు, వెబ్ సైట్లలో తనకు కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు వార్తలు వస్తున్నాయన్నారు. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవం అని ఆమె గురువారం హదరాబాద్‌లో స్పష్టం చేశారు. ఈ కేసులో తదుపరి విచారణ.. ఫిబ్రవరి 5వ తేదీన ఉందన్నారు. ఆ రోజు జరిగే విచారణకు హాజరుకావాలని కోర్టు తనకు స్పష్టం చేసిందన్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తి చేశారు. గతంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విమర్శలు చేశారు. ఈ సందర్భంగా హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంత విడాకులపై ఆమె అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఇవి తీవ్ర వివాదాస్పదమైనాయి. దీంతో నాంపల్లిలోని ప్రత్యేక కోర్టును మాజీ మంత్రి కేటీఆర్, హీరో నాగార్జున అక్కినేని వేర్వేరుగా పరువునష్టం దావా వేశారు. ఈ నేపథ్యంలో హీరో నాగార్జునకు మంత్రి కొండా సురేఖ ఇటీవల క్షమాపణలు చెప్పారు. ఈ వ్యాఖ్యలు ఎటువంటి దురుద్దేశ్యంతో చేసినవి కావంటూ వివరణ ఇచ్చారు. దాంతో నాగార్జున.. నాంపల్లిలోని ప్రత్యేక కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నారు. దీంతో వారిద్దరి మధ్య ఉన్న వివాదం కాస్తా సమసిపోయింది. కానీ మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా మాత్రం విచారణ జరుగుతుంది. ఆ క్రమంలో గురు వారం సైతం నాంపల్లి కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. ఈ విచారణకు మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఈ కేసును 2026, ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేశారు. ఆ రోజు విచారణకు హాజరుకావాలంటూ సురేఖకు కోర్టు స్పష్టం చేశారు. అయితే మంత్రి కొండా సురేఖ కోర్టుకు గైర్హాజరు కావడంతో.. ఆమెపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయిందంటూ మీడియా, సోషల్ మీడియాలో కథనాలు వెల్లువెత్తాయి. దీంతో మంత్రి కొండా సురేఖ ఈ కథనాలను ఖండించారు. అందులో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. తదుపరి కేసు విచారణకు హాజరు కావాలని కోర్టు తనకు స్పష్టం చేసిదంటూ వివరణ ఇచ్చారు.

# రైతు ఆవేదన

**ఉప్పునుంతల, డిసెంబర్ 11 (నిజాయితీ) :**
ఉప్పునుంతల మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన ఒక రైతు కష్టం, నోటికాడి ముద్ద గుర్తుతెలియని దుండగులు పన్నాగం కట్టుకొని కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఒక రైతు కష్టపడి చెమటోడ్చి పండించిన పత్తి పంట కాలి బూడిదైంది. ఉప్పునుంతల మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన మేడమోని తిరుపతయ్య ఇంటి స్థలంలోని 30 క్వింటల్లా పత్తి నిల్వ ఉంచుకున్నాడు. గురువారం సాయంత్రం 4:00 గంటలకు అక్కడ ఎవరు లేని సమయం చూసి గుర్తు తెలియని దుండగులు నిల్వ ఉంచిన పత్తికి నిప్పు అంటించి పారిపోయారు. 10 క్వింటాళ్ల పత్తి కాళీ బూడిదైంది. "ఒక రైతు కష్టపడి చెమటోడ్చి పండించిన పంట కాల్చి బూడిద చేసిన దుర్మార్గులకు ఎలాగైనా శిక్ష పడాలి...! నేను ఎవరికి ఏం పాపం చేశాను నాకు ఇలా చేశారు" అని రైతు తిరుపతయ్య కంటతడి పెట్టుకుంటున్నాడు. రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ "నాపై ఏమైనా కోపం శత్రుత్వం ఉంటే నాతో కొట్లాడాలి కానీ, నేను ఎంతో కష్టపడి పండించిన పత్తి పంటను కాల్చి బూడిద చేసి కక్ష సాధిస్తున్న దుర్మార్గులకు నా కుటుంబం ఉసురు తగిలి నాశనం అవుతారు" రైతు కంటతడి పెట్టుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

# 2047 నాటికి అభివృద్ధి చెందిన సుస్థిర గణతంత్ర రాజ్య దిశగా భారత్




**హనుమకొండ చౌరస్తా :** భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన, సుస్థిర, సమానత్వ గణ తంత్రరాజ్యంగా ఎదగాల్సిన మార్గదర్శక దృష్టిపై దేశవ్యాప్తంగా చర్చలు జరగాలని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, ప్రొఫెసర్ రామచంద్రం అన్నారు. హనుమకొండ సుబేదారిలోని పింగళి కాలేజీ రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండురోజుల జాతీయ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా రాజ్యాంగ పరిరక్షణలో సుస్థిర విధానం ఇంకా పాతుకుపోలేదని పేర్కొన్నారు. 2047 నాటికి భారత ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అత్యంత పటిష్ట గణతంత్ర వ్యవస్థగా నిలవగల సామర్థ్యం ఉన్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యవ్యవస్థను బలపరచడానికి ప్రతి పౌరుడూ రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టడం అత్యవసరమని సూచించారు. ఓయూ రాజనీతిశాస్త్ర విభాగం విశ్రాంతి ఆచార్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ ప్రజాస్వామ్య వ్యవస్థలు రెండు ధోరణుల్లో కనిపిస్తున్నాయని, నియంతృత్వ ప్రభావం ఉన్న రిపబ్లిక్ వ్యవస్థలు ప్రజాస్వామ్యాన్ని సవాల్ చేస్తున్నాయన్నారు. భారతదేశంలో కాలక్రమేణా రాజకీయ వ్యవస్థ కుల,మత రాజకీయాలతో కలుషి తం కావడంతో ఎన్నికల ప్రక్రియలో డబ్బు ప్రాధాన్యం పెరిగి ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పు ఏర్పడుతుందన్నారు. అభివృద్ధి పేరుతో పేదల భూము లను కోల్పోయే పరిస్థితులు కొనసాగుతుండటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఈ పరిస్థితులు 2047 నాటికి మరింత తీవ్రమవ్వ కుండా ప్రజలే ప్రజాస్వామ్య పరిరక్షణలో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి , సెమినార్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, మల్లేశం, శ్రీనివాస్ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శుక్రవారం, డిసెంబర్ 12, 2025
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# అనంతపురంలో దారుణం విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం



**అనంతపురం, డిసెంబరు11:** అనంతపురం జిల్లాలోని కేఎస్ఆర్ జూనియర్ కాలేజీలో నలుగురు బాలికలు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. నలుగురు విద్యార్థినులు వాస్మోల్ తాగి ఆత్మహత్యయత్నం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. నగరంలోని కేఎస్ఆర్ జూనియర్ కళాశాలలో తాడిపత్రి మండలానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు చదువుతున్నారు.విద్యార్థినుల గురించి తల్లిదండ్రులకు వార్డెన్ వసంత ఫిర్యాదు చేశారు. దీంతో విద్యార్థినులు భయపడి ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయం గమనించిన వార్డెన్ వెంటనే వారిని చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఎమర్జెన్సీ వార్డులో చికిత్స అందిస్తున్నారు వైద్యులు. ప్రస్తుతం బాలికల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ఈ విషయం తెలుసుకుని ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు విద్యార్థినుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చేరుకున్నారు. బాలికల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అయితే, ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను వెల్లడించేందుకు నిరాకరిస్తున్నారు కుటుంబ సభ్యులు. ఈ ఘటనతో మిగతా విద్యార్థినులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# పవన్ కళ్యాణ్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపిన హోంమంత్రి వంగలపూడి అనిత



ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఒక ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను.. రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత కలిశారు. ఈ సందర్భంగా పలువురు మంత్రుల సమక్షంలో పవన్ కళ్యాణ్‌కు.. వంగలపూడి అని ధన్యవాదాలు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి నిధులు విడుదల చేసినందుకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.అయితే ఈ నిధుల్లో.. హోం మంత్రి వంగలపూడి అనిత ప్రాతినిథ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గం కూడా ఉండటంతో ఆమె.. స్వయంగా పవన్ కళ్యాణ్‌ను కలిసి థ్యాంక్స్ చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గంలో 13 గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి రూ. 18.16 కోట్ల నిధులను విడుదల చేసినందుకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు.ఇక ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఫేజ్%-%1 కింద రూ.2123 కోట్లను ఏపీ ప్రభుత్వం ఇటీవలె విడుదల చేసింది. ఇక ఈ నిధులతో రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని 157 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 4 వేల కిలోమీటర్ల మేర.. 1,229 రోడ్లను మెరుగుపరచనున్నారు. తద్వారా వాహనదారులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాన్ని చంద్రబాబు ప్రభుత్వం కల్పించనుంది.మంత్రిగా నా తెలివితేటలేం వాడలేదు.. వాళ్లే అంతా చేశారు: పవన్ కళ్యాణ్ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం రూ.2,123 కోట్ల నిధులను విడుదల చేసేందుకు ఇటీవలె చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 1,229 రోడ్లను బాగుపరచనుండగా.. అందులో 4 బ్రిడ్జిలు కూడా ఉన్నాయి. 484 మండలాల్లోని మొత్తం 4,007 కిలోమీటర్ల పొడవైన రోడ్లను ఈ మొదటి విడతలో భాగంగా అభివృద్ధి చేయనున్నారు.అయితే.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తాయి. వాటికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ కావడంతో.. తీవ్ర దుమారం రేపింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు.. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల కోసం తీవ్ర పోరాటం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు కూటమి నేతలు వెల్లడిస్తున్నారు.

# మంత్రులు ఇలా చేస్తే సహించేది లేదు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏపీ మంత్రి మండలి సమావేశం(గురువారం) జరగుతోంది. ఈరోజు ఉదయం 10:30కు కేబినెట్ భేటీ ఏపీ సచివాలయంలో ప్రారంభమైంది. మొత్తం 44 అంశాలపై మంత్రి మండలి సమావేశంలో ముఖ్యమంత్రి చర్చిస్తున్నారు.అయితే, కేబినెట్ సమావేశానికి ఆలస్యంగా వచ్చిన నలుగురు మంత్రులపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. మంత్రివర్గ సమావేశానికి ఆలస్యంగా వస్తే ఎలా అని ప్రశ్నించారు. కనీసం డిసిప్లిన్ ఉండాలి కదా అని మందలించారు. మంత్రి మండలి సమావేశం ఉదయం 10:30 గంటలకు అని ముందే తెలుసు కదా అని నిలదీశారు. ఈ సమావేశానికి తగ్గినట్లుగా మంత్రులు ఎందుకు ప్లాన్ చేసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సారి నుంచి కేబినెట్ భేటీకి ఆలస్యంగా వస్తే సహించేది లేదని మంత్రులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు సీఎం చంద్రబాబు.

# కడప మేయర్‌గా పాక సురేశ్ ఎన్నిక



**కడప, డిసెంబరు11:** కడప కార్పొరేషన్ మేయర్ ఎన్నిక (గురువారం) జరిగింది. ఈ ఎన్నికల్లో కడప మేయర్‌గా పాక సురేశ్ఎన్నికయ్యారు. కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నిక ప్రక్రియలో పాక సురేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వైసీపీ కార్పొరేటర్లు. జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పర్యవేక్షణలో ఎన్నిక ప్రక్రియ జరిగింది. మేయర్ అభ్యర్థిగా పాక సురేశ్ అభ్యర్థిత్వాన్ని వైసీపీ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, షఫీలు బలపరిచారు. దీంతో పాక సురేశ్ ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు.అయితే, వైసీపీ పాలక వర్గంలోనే మేయర్ పదవి కోసం ముగ్గురు కార్పొరేటర్లు పోటీపడ్డారు. పోటీలో ఉన్న ముగ్గురిలో ఒకరిని ఎంపిక చేసేందుకు రంగంలోకి ఎంపీ అవినాశ్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డిలు దిగారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పోటీలో ఉన్న 47వ డివిజన్ కార్పొరేటర్ పాక సురేశ్‌ను మేయర్‌గా ఎంపిక చేశారు.ఈ ఎన్నికలో పాక సురేశ్‌ను అధికారికంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు. స్థానిక ఎన్నికలు, మేయర్ పదవీకాలం మూడు నెలలు గడువు మాత్రమే ఉండటంతో తెలుగుదేశం పార్టీ పోటీకి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. గత కడప నగర మేయర్ సురేశ్ బాబు అవినీతి, అక్రమాలు వాస్తవమని తేలడంతో మేయర్ పదవిని తొలగించిం ది కూటమి ప్రభుత్వం.కాగా, కడప నగరమేయర్ ఎన్నిక సందర్భంగా ఎన్నికల అధికారి జేసీ అతిథి సింగ్‌కు వైసీపీ అభ్యర్థి బీఫామ్, ఏ ఫాం, విప్ నోటీసు కాపీలను వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అందరూ కార్పొరేటర్ల ఏకాభిప్రాయంతోనే మేయర్ అభ్యర్థిని ఖరారు చేశామని తెలిపారు. ఎవరూ అసంతృప్తికి లోను కాలేదని చెప్పుకొచ్చారు. వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నవారే కార్పొరే టర్లుగా ఉన్నారని స్పష్టం చేశారు. ముద్దనూరు ఎంపీపీగా వెన్నపూస పుష్పాలత ఎన్నిక.మరోవైపు... ముద్దనూరు ఎంపీపీ ఎన్నిక (గురువారం) జరిగింది. వైసీపీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డితో కలసి ఎంపీడీఓ కార్యాల యానికి చేరుకు న్నారు వైసీపీ ఎంపీటీసీలు. ఎంపీపీ ఎన్నికకు కూటమి పార్టీలైన తెలుగుదేశం, బీజేపీ, జన సేన దూరంగా ఉన్న విషయం తెలిసిందే. వైసీపీకి చెందిన వెన్న పూస పుష్పాలతను ఎంపీపీగా జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ ఎంపిక చేశారు. ముద్దనూరు ఎంపీపీ ఎన్నిక సందర్భంగా కడప జిల్లా పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు.

# వైసీపీవి పిచ్చి ప్రేలాపనలు: ఎమ్మెల్యే యార్లగడ్డ



**అమరావతి, డిసెంబర్ 11:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం రివ్యూ మీటింగ్‌లు పెడుతూ రాష్ట్రాన్ని రావణ కాష్టం నుంచి గట్టెక్కించి మళ్లీ గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో దాదాపు 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి వారి కెరీర్‌కు భరోసా ఇచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో చెప్పినట్లుగా 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. గత అమెరికా పర్యటనలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఒక్క రోజు మాత్రమే చేసి మిగతా రోజుల్లో పరిశ్రమల కోసమే కృషి చేశారని చెప్పుకొచ్చారు.లోకేష్ ఇటీవల మూడు రోజుల్లోనే గూగుల్, ఆడోబ్, ఇన్‌టెల్, ఓపెన్ ఏఐ సహా దాదాపు 18 ప్రపంచ దిగ్గజ కంపెనీల సీఈఓలతో సమావేశమై పెట్టుబడుల కోసం రాష్ట్రానికి ఆహ్వానించారన్నారు. భారత జీడీపీ (4.19 ట్రిలియన్) కంటే ఎక్కువ మార్కెట్ క్యాప్ 4.6 ట్రిలియన్ ఉన్న కంపెనీతో కూడా చర్చలు జరుపుతున్నారని తెలిపారు. అంతర్జాతీయ కంపెనీల యజమానులతో లోకేష్ సమావేశం కావడం జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు కేవలం ఈర్ష్యతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని మండిపడ్డారు.

# లోకేష్ యూఎస్ పర్యటన ఏపీలో వేల కోట్ల పెట్టుబడులకు పునాది: మోహన కృష్ణ



**అమెరికా, డిసెంబర్ 11:** మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన ఏపీలో వేల కోట్ల పెట్టుబడులకు పునాది అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ అన్నారు. లోకేష్ యూఎస్ పర్యటలో మోహన్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ అమెరికా పర్యటన, ఏపీలో పెట్టుబడుల కోసం ఆయన శ్రమిస్తున్న తీరును మన్నవ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడానికి లోకేష్ అవిశ్రాంతంగా కృషి చేశారని తెలిపారు. అమెరికాలో జెట్ లాగ్‌ను కూడా లెక్కచేయకుండా ఉదయం నుంచి రాత్రి దాకా దిగ్గజ కంపెనీల సీఈవోలతో బ్యాక్‌బ్యాక్ వరుస మీటింగ్‌లు జరిపి ఏపీకి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు లోకేష్ పడిన శ్రమ అభినందనీయమని కొనియాడారు.యూఎస్ పర్యటనలో భాగంగా గూగుల్ సంస్థ సీఈవో సుందర్ పిచాయ్‌తో మంత్రి లోకేష్ సమావేశమై విశాఖపట్నంలో ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్ట్ పనుల ప్రారంభంపై చర్చించారని తెలిపారు. విశాఖలో 15బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు గూగుల్ ఉన్నతస్థాయి బృందానికి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు. ఇంటెల్ సంస్థ ఐటీ విభాగం సీటీవో శేష కృష్ణపురతో లోకేష్ సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో ఇంటెల్ ఉత్పత్తుల కోసం అసెంబ్లింగ్, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారన్నారు. అలాగే గేమింగ్, చిప్ డిజైనింగ్, జీపియు మ్యానుఫ్యాక్చరింగ్‌లో అంతర్జాతీయస్థాయి అగ్రగామి సంస్థ ఎన్ విడియా వైస్ ప్రెసిడెంట్ ఎంటర్ప్రైజ్ అండ్ క్లౌడ్ సేల్స్ రాజ్ మిర్పూరితో శాంటాక్లారాలో మంత్రి భేటీ అయ్యారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. అలాగే అడోబ్ సీఈవో శంతను నారాయణన్‌తో మంత్రి లోకేష్ భేటీ అయ్యి విశాఖపట్నంలో అడోబ్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ లేదా డెవలప్ మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరినట్లు మోహన కృష్ణ తెలిపారు.వీరితో పాటు జూమ్ వీడియో కమ్యూనికేషన్స్ ప్రొడక్ట్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రెసిడెంట్ వెల్చామి శంకరలింగం, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణ బావాతో మంత్రి సమావేశమై అమరావతి లేదా విశాఖపట్నంలో జూమ్ సంస్థ ఆర్ అండ్ డి/ ఇంజనీరింగ్ డెవలప్‌మెంట్ సెంటర్, విశాఖపట్నంలో ఒక జీసీసీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారని చెప్పారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా ఆంధ్రప్రదేశ్‌లో యువతకి 20 లక్షల ఉద్యోగాలు అందించేలా లోకేష్ నిరంతరం కష్టపడుతున్నారని తెలిపారు. లోకేష్ అమెరికా పర్యటనలో పాల్గొనటం, పర్యటన దిగ్విజయంగా జరగటం చాలా సంతోషంగా ఉందని మన్నవ మోహన కృష్ణ పేర్కొన్నారు.

# టీటీడీ డైరీలు, క్యాలెండర్లకు భక్తుల నుంచి విశేష స్పందన



**తిరుమల :** టీటీడీ ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్లు , డైరీలకు దేశ విదేశాలలోని శ్రీవారి భక్తుల నుంచి విశేష స్పందన వస్తోంది. శ్రీవారి భక్తుల సౌకర్యార్థం టీటీడీ 2026 సంవత్సరం 12 పేజీల క్యాలెండర్లు 13 లక్షలు ముద్రించగా, 6 పేజీల క్యాలెండర్లు 75 వేలు ముద్రించగా, పెద్ద డైరీలు 8.50 లక్షలు, చిన్నడైరీలు 3 లక్షలు ముద్రించామని ఆలయ అధికారులు వివరించారు.టేబుల్ టాప్ క్యాలెండర్లు 1.50 లక్షలు, శ్రీవారి పెద్ద క్యాలెండర్లు 2.50 లక్షలు, శ్రీ పద్మావతి అమ్మవారి పెద్ద క్యాలెండర్లు 10 వేలు, శ్రీవారు, శ్రీపద్మావతి అమ్మవారి క్యాలెండర్లు 3 లక్షలు ప్రింట్ చేయించామని వివరించారు. టీటీడీ స్థానిక ఆలయాల క్యాలెండర్లు 10 వేలు అత్యంత ఆకర్షణీయంగా ముద్రించి అందుబాటులో ఉంచామన్నారు.చెన్నైలోని శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయాలు, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్‌లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, న్యూఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలులోని టీటీడీ కల్యాణమండపాల్లో క్యాలెండర్లు, డైరీలను విక్రయిస్తున్నామని తెలిపారు. ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయం, దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాలతో పాటు టీటీడీ అనుబంధ ఆలయాల్లో భక్తుల కోసం డైరీలు, క్యాలెండర్లు సిద్ధంగా ఉంచామని తెలిపారు.

# పార్లమెంట్‌లో అమరావతి బిల్లు ప్రవేశపెడతాం



**ఢిల్లీ, డిసెంబరు11:** అమరావతిని శాశ్వత రాజధానిగా చేసేందుకు పార్లమెంట్‌లో ఈ సమావేశాల్లో లేదా వచ్చే సమావేశాల్లో బిల్లు ప్రవేశపెడతామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ సమావేశాల్లోనే అమరావతిపై బిల్లు పెట్టేందుకు ముందుకెళ్తున్నామని వ్యాఖ్యానించారు. 2014 నుంచి అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా గుర్తించా లా.. లేక ఇప్పటి నుంచి గుర్తించాలా అనే సాంకేతిక కారణాలతో ఆలస్యం జరుగుతోందని వివరించారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి బిల్లును మానిటర్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు పెమ్మసాని చంద్రశేఖర్.అమరావతి బిల్లుపై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ ఐదేళ్ల హయాంలో ఏపీ ఎంతగానో నష్టపోయిందని విమర్శించారు. 34 వేల మంది రైతులు ఇచ్చిన భూములు వినియోగించుకోలేక ఏపీ భవిష్యత్‌ను జగన్ అండ్ కో నాశనం చేశారని ఫైర్ అయ్యారు. ప్రణాళికా బద్ధంగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో అమరావతి బిల్లు సాంకేతిక కారణాలతో ఆలస్యం అవుతోందని తెలిపాం. వేల మంది అమరావతి నిర్మాణం కోసం పనిచేస్తున్నారని పేర్కొన్నారు పెమ్మసాని చంద్రశేఖర్.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే 16 జాతీయ సంస్థల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారని ప్రస్తావించారు. హడ్కో ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని వివరించారు. కాగ్, పోస్టల్ బిల్డింగ్, కేంద్రీయ విశ్వవిద్యాల యాలు అమరావతిలో ఏర్పాటు అవుతున్నా యని తెలిపారు. అవుటర్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. అమరావతి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని వెల్లడించారు. ఏపీ అమరావతికి నిధులు ఇవ్వొద్దని జగన్ మోహన్ రెడ్డి అండ్ కో వరల్డ్ బ్యాంకుకు లేఖలు రాస్తున్నారని ఆరోపించారు. అమరావతి బిల్లుకు చిన్న చిన్న టెక్నికల్ వచ్చాయని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# మరో మున్సిపల్ చైర్మన్ పీఠం టీడీపీ కైవసం

**అనంతపురం, డిసెంబరు11:** కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక అయ్యారు 15వ వార్డు కౌన్సిలర్ తలారి గౌతమి. అయితే, ఎక్స్ అఫీషియో హోదాలో ఓటు హక్కు వినియోగించుకున్నారు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు. కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని టీడీపీ దక్కించుకోవడంతో తెలుగు తుమ్ముళ్లు సంబురాలు చేసుకుంటున్నారు. టపాసుల మోతతో కళ్యాణదుర్గం సందడిగా మారింది. ఈ క్రమంలో తలారి గౌతమికి టీడీపీ హైకమాండ్ శుభాకాంక్షలు తెలిపింది.కాగా, కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక గురువారం జరిగింది. మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్ కుమార్‌ను ఏపీ ప్రభుత్వం తొలగించడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. మొత్తం 24 మంది కౌన్సిలర్లు ఉన్న కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో టీడీపీకి 12 మంది కౌన్సిలర్లు ఉండగా... వైసీపీకి 12 మంది కౌన్సిలర్ల బలం ఉంది. ఎంపీ, ఎమ్మెల్యే ఎక్స్అఫీషియో ఓటుతో కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ పదవిని టీడీపీ దక్కించుకుంది.రామగిరి ఎంపీపీ ఎన్నికపై ఉత్కంఠ..మరోవైపు.. రామగిరి ఎంపీపీ ఎన్నిక తీవ్ర ఉత్కంఠతగా కొనసాగింది. ఇప్పటికే మూడుసార్లు వాయిదా పడింది రామగిరి ఎంపీపీ ఎన్నిక. నాలుగోసారి రామగిరి ఎంపీపీ ఎన్నిక (గురువారం) జరిగింది. ఇప్పటికే రామగిరి ఎంపీపీ ఎన్నికను వైసీపీ బహిష్కరించిన విషయం తెలిసిందే. మూడుసార్లు కోరం లేక రామగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది.రామగిరి ఎంపీపీగా కుంటిమద్ది సాయిలీల ఎన్నిక.రామగిరి ఎంపీపీగా కుంటిమద్ది సాయిలీల ఎన్నికయ్యారు. కాగా ఇప్పటికే సాయిలీల ఎంపీటీసీగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలోనే నలుగురు ఎంపీటీసీలు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. మండలంలో పదిమంది ఎంపీటీసీలు ఉండగా ఒకరు చనిపోవడంతో ఎంపీపీ ఎన్నికకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నలుగురు ఎంపీటీసీలు ఎన్నికకు హాజరు కావడంతో రామగిరి ఎంపీపీగా సాయిలీలను ఎన్నుకున్నారు.

శుక్రవారం, డిసెంబర్ 12, 2025 | TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితీ | https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక | 6

# ఎన్నికల సంస్కరణలపై చిత్తశుద్ధిలేని చర్చ !

పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ కాస్తా అసలు విషయాలను పక్కదారి పట్టించేలా ఉంది. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. ఇంటాబయటా ఆయన అదే పాట పాడుతున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. ఎన్నికల సంస్కరణలపై చరచ అంటూ తమ అనుకూలంగా లేని విషయాలపై పార్లమెంటులో చర్చిస్తున్నారు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుం టున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. దీనికోసమే అందరి ఆరాటంగా ఉంది. ఇందులో ఏ పార్టీ కూడా మినహాయింపు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నియంతలుగా మారుతున్నారు. అసలు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల కు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే అవకాశం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియపై రాజీవ్ గాంధీ, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, లెఫ్ట్ పార్టీలు ఎందుకు అభ్యంతరం చెబుతున్నాయో చెప్పాలి. నిజమైన ఓటర్లే జాబితాలో ఉండాలనే దానిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో జాతికి తెలియ చేయాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని చెబుతున్న మాటల్లో కూడా నిజం లేదు. ప్రజలు తక్కువ అంచనా వేయడం సరికాదు. ఓటుహక్కు నిరాకరణకు గురైనవారిలో ఎవరున్నా వారి పేర్లు బయటపెట్టి చూపగలగాలి. అలా చేయకుండా సర్ ప్రక్రియను వ్యతిరేకించడం సరికాదు. పార్లమెంటులో 'ఎన్నికల సంస్కరణల'పై చర్చ తలాతోకా లేకుండా సాగింది. ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేత అవుతాడు. అలాంటి సమయంలో దొంగ ఓటర్లంతా ఓటేస్తే..తద్వారా ఎన్నికైన వారంతా ప్రజా ప్రతినిధులు ఎలా అవుతార్నదే ప్రశ్న. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ ప్రధానంగా చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. నిజానికి ఎన్నికల



'సంస్కరణల' గురించి కాకుండా ప్రస్తుత పాలకులు, విపక్షాలు కలసి తమకు అనుకూలంగా ఉండే విషయాలనే ప్రస్తావిస్తున్నారు. దానిపైనే చర్చిస్తున్నారు. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ఎన్నికలలో అక్రమాలు భారత్‌కే పరిమితం కాలేదు. ఎన్నికల నిర్వహణ అమలు చేస్తున్న అన్ని దేశాల్లో ఈ జాడ్యం ఉంది. ఉన్న నియమాలను నిరంకుశ పాలకులు తమకు అనుకూలంగా మార్చుకోవడమనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నది. నియంతలు తమ ఇష్టారాజ్యంగా ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూనే వస్తున్నారు. తమకు ప్రజల మద్దతు పూర్తిగా ఉన్నదని చూపడానికి దొంగ ఓట్లతో సాయం పొందుతున్నారు. రాజ్యాంగ సంస్థను తమకు అనుకూలంగా మార్చు కుంటున్నారు. ఎన్నికల నియమాలు పూర్తిగా తమకు అనుకూలంగా ఉండేలా చేస్తున్నారు. అందువల్ల మొదట నియమ నిబంధనలు మార్చాల్సి ఉంది. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది. జాస్వామ్య వ్యవస్థను క్రమంగా నిరంకుశత్వం వైపు మళ్లించకుండా అడ్డుకోగలుగుతాం. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన నాయకులకు కాల పరిమితి ఉంటే అవినీతికి అంతగా ఆస్కారం ఉండదు. అందువల్ల ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను గుర్తించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేయాలి. అంతేగాకుండా ఓటు వేయమన్నది బాధ్యత కూడా కావాలి. కావాలని ఓటేయని వారినిశిక్షించే పరిస్థితి కూడా ఉండాలి.

# భవానీ భక్తులతో ఇంద్రకీలాద్రి కిటకిట

### దీక్షల విరమణకు భారీగా చేసుకున్న భక్తులు

**విజయవాడ,డిసెంబర్11:** విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం భవానీ భక్తులతో కిటకిటలాడింది. భవాని దీక్ష విరమణలు గురువారం నుంచి 5 రోజులపాటు కొనసాగను న్నాయి. దీంతో వారంతా భారీగా తరలివస్తున్నారు. ఇంద్రకీలాద్రిలో 11వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు భవానీ దీక్షా విరమణలు ఉండటంతో దేవస్థానం పాలక మండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అగ్ని ప్రతిష్టాపనతో ఇరుముడులు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. హోమ గుండాలను దుర్గగుడి ఈవో, చైర్మన్, ఆలయ స్థానాచారి వెలిగించారు. జై దుర్గా.. జై జై దుర్గా నామస్మరణతో మార్మోగుతోంది ఇంద్రకీలాద్రి. ఈ సందర్భంగా ఆలయ ఈవో శీనా నాయక్, చైర్మన్ బొర్రాగాంధీ మీడియాతో మాట్లాడారు. భవానిల దీక్ష విరమణ సందర్భంగా.. ఇరుముడిని సమర్పించడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఏడాది భవానీల సంఖ్య పెరుగుతోందని వివరించారు. ఇరుముడలను సమర్పించడానికి మూడు హోమగుండాలను ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. 41 రోజులపాటు నియమ నిబంధనలు పాటిస్తూ భవానీలు మాలధారణ చేశారని తెలిపారు. భవాని భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు, వెయిటింగ్ హాల్స్, అదనపు పార్కింగ్, 19 ప్రసాదం కౌంటర్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఎపీ నలుమూలల నుంచి 7 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని చెప్పుకొచ్చారు. లక్షలాదిగా తరలివచ్చే భవానీలకు తాగునీరు, ప్రసాదం కొరత లేకుండా అందించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. 950 మంది క్షురకులు 4,000 మంది పోలీసు సిబ్బంది, 370కు పైగా సీసీ కెమెరాలతో భద్రతను పటిష్ఠం చేశామని పేర్కొన్నారు. అన్ని అర్జిత సేవలు డిసెంబర్ 11వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిలిపివేశామని తెలిపారు. గిరి ప్రదక్షిణ మార్గంపై వివరాలను అందించే భవానీ దీక్ష 2025 మొబైల్ యాప్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. 9 కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షిణ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. భక్తులకు ఎప్పటిక ప్పుడు మానిటరింగ్ చేసే విధంగా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని అన్నారు. సామాన్య భక్తుడికి పెద్దపీఠం వేశామని .. భవానీల కోసం ఉచిత క్యూలైన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.



# బంగారం, వెండి ధరల దూకుడు

### ● రెండు లక్షలకు చేరువలో కిలో వెండి



**న్యూఢిల్లీ,డిసెంబర్11:** దేశీయంగా బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. వెండి దూకుడు మామూలుగా లేదు. కిలో వెండి ధర రూ. 1,95,400 మార్కును చేరుకొని రూ. 2 లక్షల దిశగా దూసుకెళు తోంది. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో వీటి ధరలు పెరిగాయి. మార్కెట్ అంచనాలకు అనుగుణంగా రేట్లలో కోత ఉన్నప్పటికీ.. భవిష్యత్ వడ్డీ రేట్ల కోతపై అనిశ్చితి కొనసాగుతోంది. దీంతో బంగారం ధరలు స్వల్ప మొత్తంలో పెరగ్గా.. వెండి మాత్రం సరికొత్త గరిష్ఠాలను తాకింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్‌గోల్డ్ ఔన్సు 4,216 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. వెండి ఔన్సు 62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో గురువారం మధ్యాహ్నం నాటికి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,34,000గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,19,350 పలుకుతోంది. కిలో వెండి ధర రూ. 1,95,400 మార్కును చేరుకొని రూ. 2 లక్షల దిశగా దూసుకెళుతోంది.

# నరసాపురం వరకు వందేభారత్ పొడిగింపు



### 15 నుంచి జనవరి 11 వరకు అమలు

**చెన్నై,డిసెంబర్11:** చెన్నై సెంట్రల్-విజయవాడ మధ్య నడుపుతున్న వందే భారత్ రైళ్లను పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వరకు తాత్కాలికంగా పొడిగించారు. ఈ మేరకు దక్షిణ రైల్వే విడుదల చేసిన ప్రకటనలో... నెం. 20677 చెన్నై సెంట్రల్-నరసాపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15 నుంచి జనవరి 11వ తేది వరకు చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయల్దేరి 7.05 గంటలకు రేణిగుంట, 8.29 గంటలకు నెల్లూరు, 9.43 గంటలకు ఒంగోలు, 11.08 గంటలకు విజయవాడ(÷ఎతితీజాజీలిజీటజీ), మధ్యాహ్నం 12.29 గుడివాడ, 1.14 గంటలకు భీమవరం టౌన్, 2.10 గంటలకు నరసాపురం చేరుకుంటుంది. మరుమార్గంలో, నెం. 20678 నరసాపురం-చెన్నై సెంట్రల్ వందే భారత్ ఈ నెల 17 నుంచి జనవరి 11వ తేది వరకు నరసాపురం(లో మధ్యాహ్నం 2.50 గంటలకు బయల్దేరి 3.19 గంటలకు భీమవరం టౌన్, సాయంత్రం 4.04 గంటలకు గుడివాడ, 4.50 గంటలకు విజయవాడ, 6.29 గంటలకు ఒంగోలు, రాత్రి 7.39 గంటలకు నెల్లూరు, 9.50 గంటలకు రేణిగుంట, 11.45 గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుందని దక్షిణ రైల్వే తెలిపింది.

# ఉజ్వల తెలంగాణ దిశగా ఈ పరుగు




రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అపారమైన విశ్వాసం కనిపిస్తుంటే ప్రతిపక్షాలకు, వాటిని మోస్తున్న కొన్ని మీడియా సంస్థలకు ఎక్కడలేని కంటగింపుగా మారింది. వారి అడ్డగోలు విమర్శలే ఇందుకు నిదర్శనం. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పుడు వందల కోట్లు ఖర్చు చేసి ఈ సదస్సులు ఎందుకని ఒకరు, వచ్చిన పెట్టుబడులన్నీ గోబెల్స్ అని మరొకరు, ఇంకో అడుగు ముందుకేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదంతా చేస్తున్నది తన రియల్ ఎస్టేట్ అభివృద్ధి కోసమే అని ఇంకొకరు... ఇలా దిగజారి విమర్శలు చేస్తున్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలన్నీ ప్రపంచం నుంచి పెట్టుబడులను ఆకర్షించి, పరిశ్రమలను, మౌలిక వసతులను, సరికొత్త టెక్నాలజీలను, నూతన వ్యాపార పోకడలను అలవర్చుకోవడం ద్వారానే అభివృద్ధి చెందాయి. 1971లో యూరోపియన్ మేనేజ్‌మెంట్ ఫోరం దావోస్‌లో నిర్వహించిన ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను ప్రపంచంలో తొలి పెట్టుబడిదారుల సదస్సుగా పరిగణిస్తున్నారు. ఆ తర్వాత 1987లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు, 2008లో యునైటెడ్ నేషనల్ వరల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరం సదస్సు వంటివి ప్రపంచ ప్రగతికి కీలక చోదకశక్తులుగా నిలిచాయి. మన దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాలు ప్రపంచ పెట్టుబడి సదస్సులను నిర్వహించాయి. అయితే గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రం దావోస్ లాంటి సదస్సుల్లో పాల్గొనేందుకు చూపించిన చొరవ, అటువంటి సదస్సులను హైదరాబాద్‌లో నిర్వహించడంలో ఏ మాత్రం చూపలేదు. 2003లో ప్రస్తుత ప్రధాని, ఆనాటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ఏర్పాటు చేసిన 'వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'ను ప్రచారపర్వంగా కాకుండా ప్రజలకు పెట్టుబడులు వచ్చే గమ్యంగా మార్చాలని అక్కడి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సూచించిందే తప్పా నోటికి వచ్చిన విమర్శలు చేయలేదు. ఈ ఒక్క సదస్సులోనే గుజరాత్ ప్రభుత్వం రూ. 87,000 కోట్ల విలువైన ఎంఓయూలు కుదుర్చుకున్నది. అప్పటిదాక ఓ మోస్తరు రాష్ట్రంగా ఉన్నదల్లా ఒక్కసారిగా ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎదిగింది. ఆ తర్వాత 2007లో మధ్యప్రదేశ్‌బీ 2010లో కర్ణాటకబీ 2015, 2019 సంవత్సరాల్లో రెండుసార్లు తమిళనాడుబీ 2018లో మహారాష్ట్ర ఇలాంటి గ్లోబల్ సమ్మిట్‌లను నిర్వహించి కోట్ల పెట్టుబడులు రాబట్టాయి.

TGTEL/25/A3750 ... నిజమే ... https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# సహచరుడికి ఇచ్చిన మాట 15 ఏళ్ల తర్వాత నిలబెట్టుకున్న సచిన్



భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. క్రికెట్ రంగంలో ఆయన కంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. గాడ్ ఆఫ్ క్రికెట్ గా పిలవబడుతున్న సచిన్ టెండుల్కర్‌తాజాగా ఓ ఆసక్తికర విషయం వెల్లడించారు. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో తన ఎంట్రీకి సాయపడిన సహచర ఆటగాడికి ఓ మాట ఇచ్చానని.. పదిహేనేళ్ల తర్వాత ప్రామిస్ నిలబెట్టుకున్నానని సచిన్ తెలిపారు. మరి.. ఆ వ్యక్తి ఎవరు?. సచిన్ ఇచ్చిన మాట ఏంటి, ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం...భారత్ తరఫున 1989 నవంబరులో సచిన్ టెండుల్కర్ పాకిస్థాన్ తో టెస్టుల సందర్భంగా ఇంటర్నేషనల్ క్రికెట్ లోకి అరంగేట్రం చేశారు. ఆ ఎంట్రీ కంటే కొద్ది రోజుల ముందు ఇరానీ కప్ మ్యాచ్‌లో రెస్టాఫ్ ఇండియా తరఫున సచిన్ సెంచరీ బాదారు. ఆ మ్యాచ్‌లో ప్రదర్శన ఆధారంగా సెలక్టర్ల దృష్టిని మరోసారి ఆకర్షించి టీమిండియ ఆ ఎంట్రీ కంటే కొద్ది రోజుల ముందు ఇరానీ కప్ మ్యాచ్‌లో రెస్టాఫ్ ఇండియా తరఫున సచిన్ సెంచరీ బాదారు. ఆ సందర్భంగా తన సహచరుడికి ఇచ్చిన మాటను 15 ఏళ్ల తర్వాత సచిన్ నిరవేర్చారు.హాలో అడుగుపెట్టారు. మ్యాచ్ లో సెంచరీ చేయకుండా ఉంటే.. సచిన్ అంతర్జాతీయ క్రికెట్ లోకి అరంగ్రేటం ఆలస్యంగా జరిగేది. అయితే గురుశరణ్ సింగ్ త్యాగం కారణంగా సచిన్.. అంతర్జాతీయ క్రికెట్ లో అరంగ్రేటం త్వరగా జరిగింది. ఈ విషయాన్ని సచిన్ టెండుల్కర్ ఇటీవలే స్వయంగా వెల్లడించారు.1989 ఢిల్లీతో మ్యాచ్‌లో రెస్టాఫ్ ఇండియా తొమ్మిది వికెట్లు కోల్పోయిన వేళ.. సచిన్ సెంచరీకి చేరువగా ఉన్నాడు. అలాంటి సమయంలో గురుశరణ్ సింగ్ (విరిగిన చేతితోనే బ్యాటింగ్‌కు వచ్చాడు. సచిన్ శతకం బాదే వరకు ఎంతో సహకారం అందించాడు. చివరకు సచిన్ శతకం చేసి.. సెలక్టర్ల దృష్టిలో పడ్డారు. ఆ సందర్భంలో గురుశరణ్ సింగ్ త్యాగానికి ప్రతిగా.. సచిన్ అతడికి ఓ మాట ఇచ్చాడు. దాదాపు పదిహేనేళ్ల తర్వాత ఆ మాటను నిలబెట్టుకున్నాడు. "రిటైర్ అయిన క్రికెటర్ల కోసం అప్పట్లో బెన్‌ఫిట్ మ్యాచ్‌లు నిర్వహించేవారు. ఆరోజు (1990) న్యూజిలాండ్‌లో గురుశరణ్‌కు నేను ఓ మాట ఇచ్చాను. గురుశరణ్.. జీవితాంతం ఎవరూ ఆడుతూనే ఉండలేరు కదా! ఏదో ఒకరోజు నువ్వు కూడా రిటైర్ అవుతావు. అలా నువ్వు రిటైర్‌ఆ ఎంట్రీ కంటే కొద్ది రోజుల ముందు ఇరానీ కప్ మ్యాచ్‌లో రెస్టాఫ్ ఇండియా తరఫున సచిన్ సెంచరీ బాదారు. ఆ సందర్భంగా తన సహచరుడికి ఇచ్చిన మాటను 15 ఏళ్ల తర్వాత సచిన్ నిరవేర్చారు. అయ్యి బెన్‌ఫిట్ మ్యాచ్ కోసం ప్లేయర్లు కావాల్సినపుడు నేను నీకోసం వచ్చి ఆడతానని చెప్పాను. పదిహేనేళ్ల తర్వాత (2005) దానిని నిలబెట్టుకుంటున్నాను. అతడి కోసం బెన్‌ఫిట్ మ్యాచ్ ఆడాను. ఈ జ్ఞాపకాలు ఎప్పటికీ మదిలో నిల్చిపోతాయి" అని సచిన్ టెండుల్కర్ పేర్కొన్నారు.

# టీ20ల్లో తోపు బౌలర్ కట్‌చేస్తే ప్రతీసారి హ్యాండిస్తోన్న గంభీర్




అవకాశం రానప్పటికీ, కుల్దీప్ యాదవ్ టీ20ల్లో తిరుగులేని రికార్డును కలిగి ఉన్నాడు. 2017లో అరంగేట్రం చేసినప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. 2024 టీ20 ప్రపంచ కప్ విజయంలోనూ అతను కీలక పాత్ర పోషించా డు. అయినప్పటికీ, ప్రస్తుత జట్టు అవసరాల దృష్ట్యా అతను బెంచ్‌కే పరిమితం కావాల్సి వస్తోంది. భారత టీ20 జట్టులో ప్రపంచ నంబర్ 1 స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు చోటు దక్కకపోవడం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో కుల్దీప్‌ను పక్కన పెట్టడంపై అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కావాలనే కుల్దీప్‌పై పగ సాధిస్తున్నాడా? అనే అనుమానాలు కూడా తలెత్తుతున్నాయి. కానీ, అసలు విషయం వేరే ఉందని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గంభీర్ నిర్ణయం వెనుక ఉన్న అసలు కారణం.కుల్దీప్ యాదవ్‌ను పక్కన పెట్టడానికి ప్రధాన కారణం వ్యక్తిగత కక్షలు కాదని, అది జట్టు వ్యూహంలో భాగమేనని తెలుస్తోంది. కోచ్ గంభీర్, టీమ్ మేనేజ్‌మెంట్ బ్యాటింగ్ లైనప్‌ను మరింత లోతుగా ఉంచాలని భావిస్తున్నారు.బ్యాటింగ్ డెప్త్ ముఖ్యం: ఆధునిక టీ20 క్రికెట్‌లో నంబర్ 8 వరకు బ్యాటింగ్ చేయగల ఆటగాళ్లు ఉండటం చాలా కీలకం. జట్టుకు పరుగులు అవసరమైనప్పుడు లోయర్ ఆర్డర్ బ్యాటర్లు కూడా తమ వంతు సహకారం అందించాలి.ఆల్ రౌండర్లకే ప్రాధాన్యత: కుల్దీప్ యాదవ్ అద్భుతమైన బౌలర్ అయినప్పటికీ, బ్యాటింగ్‌లో అంతగా రాణించలేకపో తున్నాడు. దీనికి భిన్నంగా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ వంటి స్పిన్నర్లు బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ సత్తా చాటుతు న్నారు. వారు క్లిష్ట సమయాల్లో వచ్చి బౌండరీలు కొట్టగలరు, ఇన్నింగ్స్‌ను నిలబెట్టగలరుజట్టు సమతుల్యత: అక్షర్, సుందర్ జట్టులో ఉండటం వల్ల కెప్టెన్‌కు బౌలింగ్‌లోనూ, బ్యాటింగ్‌లోనూ అదనపు ఎంపికలు లభిస్తాయి. అందుకే, కేవలం బౌలర్‌గా మాత్రమే సేవలందించే కుల్దీప్ కంటే, ఆల్ రౌండర్లకే కోచ్ గంభీర్ ఓటు వేస్తున్నట్లు కనిపిస్తోంది.కుల్దీప్ ట్రాక్ రికార్డ్.అవకాశం రానప్పటికీ, కుల్దీప్ యాదవ్ టీ20ల్లో తిరుగులేని రికార్డును కలిగి ఉన్నాడు. 2017లో అరంగేట్రం చేసినప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. 2024 టీ20 ప్రపంచ కప్ విజయంలోనూ అతను కీలక పాత్ర పోషించాడు. అయినప్పటికీ, ప్రస్తుత జట్టు అవసరాల దృష్ట్యా అతను బెంచ్‌కే పరిమితం కావాల్సి వస్తోంది.మొత్తానికి, కుల్దీప్ యాదవ్ పట్ల గౌతమ్ గంభీర్‌కు ఎలాంటి వ్యక్తిగత విద్వేషం లేదని, కేవలం జట్టు సమతుల్యత కోసమే ఈ కఠిన నిర్ణయం తీసుకుంటున్నారని స్పష్టమవుతోంది. భవిష్యత్తులో పిచ్ పరిస్థితులు, ప్రత్యర్థి జట్టును బట్టి కుల్దీప్‌కు మళ్ళీ అవకాశం దక్కొచ్చు.

# పక్కన పెట్టలేరు పరుగులు రాబట్టలేరు




దక్షిణాఫ్రికాతో కటక్‌లో జరిగిన తొలి టీ20లో భారత్ 101 పరుగుల భారీ విజయం సాధించిన ప్పటికీ, జట్టులో కొన్ని ఆందోళనకరమైన విష యాలు ఉన్నాయి. ప్రధానంగా జట్టును నడిపిం చాల్సిన కెప్టెన్, వైస్ కెప్టె న్‌లే ఇప్పుడు జట్టుకు భారంగా మారుతున్నారనే విమర్శలు విని స్తున్నాయి. వీరిద్దరూ పరుగులు చేయడం లేదు. అలాగని వారిని జట్టు నుంచి తొలగించే పరిస్థితి కూడా లేదు. ఆ ఇద్దరు ఆటగాళ్లు ఎవరో కాదు, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శు భ్‌మన్ గిల్.1. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్: ఫామ్ కోల్పోయిన 'స్కై': ప్రపంచంలోనే అత్యు త్తమ టీ20 బ్యాటర్‌గా పేరు తెచ్చుకున్న సూర్య కుమార్ యాదవ్, 2025లో మాత్రం పూర్తిగా నిరాశపరిచాడు. 2025లో ఇప్పటివరకు 18 మ్యాచ్‌లు ఆడిన సూర్య, 16 ఇన్నింగ్స్‌లలో కేవలం 196 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 15.07 కాగా, స్ట్రైక్ రేట్ 126.45 మాత్రమే.భారం ఎందుకంటే: ఈ ఏడాది ఒక్క హాఫ్ సెంచరీ (50) కూడా చేయలేకపోయాడు. బ్యాటర్‌గా విఫలమవుతున్నా, అతను టీ20 జట్టుకు కెప్టెన్ కావడం వల్ల అతన్ని పక్కన పెట్టలేని పరిస్థితి. అతని నాయ కత్వంలో జట్టు విజయాలు సాధిస్తుండటంతో, అతని వ్యక్తిగత వైఫల్యం మరుగున పడిపోతోంది.2. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్: అవకా శాలొస్తున్నా.. మరోవైపు వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పరిస్థితి కూడా అలాగే ఉంది. ఈ ఏడాది టీ20లలో 13 మ్యాచ్‌లు ఆడిన గిల్, 26.30 సగటు తో 263 పరుగులు మాత్రమే చేశాడు. 13 ఇన్నింగ్స్‌లలో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేదు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి మ్యాచ్‌లోనూ కేవలం 4 పరుగులకే ఔటయ్యాడు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గౌతమ్ గంభీర్ గిల్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నారు. ఫామ్ లేకపోయినా అతన్ని వైస్ కెప్టెన్‌గా నియమించారు.గిల్‌కు వరుస అవకాశాలు ఇస్తూ, మరోవైపు సెంచరీలు చేసిన సంజు శాంసన్‌ను బెంచ్‌కే పరిమితం చేయడం లేదా స్థానాలు మార్చడంపై విమర్శలు వస్తున్నాయి. గిల్ కోసం సంజును బలి చేస్తున్నారనే వాదన కూడా ఉంది.మొత్తానికి భారత టీ20 జట్టు విజయాల బాటలో ఉన్నా, కెప్టెన్ మరియు వైస్ కెప్టెన్‌ల వైఫల్యం జట్టుకు పెద్ద సమస్యగా మారింది. వీరిద్దరూ త్వరగా ఫామ్‌లోకి రాకపోతే, రాబోయే పెద్ద టోర్నీలలో భారత్‌కు ఇబ్బందులు తప్పకపోవచ్చు.

# రూ.20 వేల కంటే ఎక్కువ తీసుకున్నా ఫైన్.




బ్లాక్ మనీని అడ్డుకునేందుకు, నగదు లావా దేవీలను మరింత పారదర్శకంగా జరిగేలా చూసేందుకు ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ త్వరలో కొత్త రూల్స్ తీసుకొచ్చేందుకు కసరత్తులు చేస్తోంది. ఇందులో భాగంగా నగదు లావాదేవీలపై కఠిన నిబంధనలు అమల్లోకి తీసుకురానుందని తెలుస్తోంది. వ్యక్తులు లేదా వ్యాపారులు, సంస్థలు నిర్వహించే లావాదేవీలపై మరింత నిఘా పెట్టనుంది. ఇక నుంచి లెక్కల్లో చూపిన నగదుకు భారీగా జరిమానాలు విధించ నుందని సమాచారం. త్వరలో తీసుకురానున్న ఈ రూల్స్ గురించి ఇప్పుడు తెగ చర్చ నడుస్తోంది. ఈ నిబంధనలు ఏంటి..? అమల్లోకి వస్తే ఏం జరుగుతుంది? అనే విషయాలు చూద్దాం.ఇక నుంచి స్థిరాస్తి కొనుగోళ్ల విక్రయం సమయంలో రూ.20 వేల కంటే ఎక్కువ నగదు స్వీకరిస్తే.. 100 శాతం వరకు భారీ జరిమానా విధించనున్నారు. ఇక ఒక వ్యక్తి నుంచి ఒకే రోజులో రూ.2 లక్షలకుపైగా నగదు రూపంలో అందుకుంటే ఫైన్ పడుతుంది. ఇక నగదు రూపంలో లోన్లు పొందటంపై పూర్తిగా ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ నిషేధం విధించనుంది. ఇలా చేస్తే భారీగా జరిమానా కట్టాల్సి ఉంటుంది. ఇవే కాకుండా ఆన్‌లైన్, నగదు లావాదేవీలపై మరింత నిఘా పెట్టనున్నారు. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షల కంటే ఎక్కువ బ్యాంక్ నుంచి నగదు విత్ డ్రా చేస్తే.. ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు ఇన్మరేషన్ వెళ్తుంది.ఇక రూ.20 లక్షలకు మంచి విత్ డ్రా ట్రాన్సాక్షన్ జరిగితే టీడీఎస్ చెల్లించాల్సి ఉంటుంది. ఇదే కాకుండా తరచుగా మీ అకౌంట్ల నుంచి పెద్ద మొత్తంలో విత్ డ్రా ట్రాన్సాక్షన్స్ జరిగితే ఆదాయపు పన్ను శాఖ నిఘాలోకి మీరు ఆటోమేటిక్‌గా వెళ్తారు. మీ మీద ఇన్‌కమ్ ట్యాక్స్ రైడ్స్ జరగొచ్చు. ఈ రూల్స్ నుంచి మీరు రక్షణ పొందాలంటే నగదు రూపంలో డబ్బులు స్వీకరించేటప్పుడు రసీదు పొందండి. అలాగే బ్యాంక్స్ ద్వారానే ట్రాన్సాక్షన్లు చేయడం మంచిది. త్వరలోనే ఈ రూల్స్ అమలు చేసే అవకాశముందని తెలుస్తోంది. బ్లాక్ మనీని నగదు రూపంలో కొంతమంది ట్రాన్స్‌ఫర్ చేసుకుంటున్నారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు ఈ కఠిన నిర్ణయాలు ఉపయోగపడతాయనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఈ రూల్స్ బిజినెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అమల్లోకి వచ్చాక ఎలాంటి పరిస్థితి ఉంటుందనేది చూడాలి.

# శాలరీ స్లిప్ లేకపోయినా పర్సనల్ లోన్ ఇవి ఉంటే వెంటనే అకౌంట్‌లో డబ్బులు




నెలవారీ జీతం లేదా ఉద్యోగం లేని వారికి బ్యాంకులు లోన్స్ ఇవ్వవనేది ఒకప్పటి మాట. ప్రస్తుత కాలంలో శాలరీ స్లిప్ లేకపోయినా పర్సనల్ లోన్ పొందడం సులభమైంది. ముఖ్యంగా స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, ఫ్రీలాన్సర్లు, సొంత వ్యాపారం చేసేవారు కూడా తమ ఆర్థిక క్రమశిక్షణను నిరూపించుకోగలిగితే సులభంగా రుణం తీసుకోవచ్చు. దీనికి కేవలం మంచి క్రెడిట్ స్కోరుతో పాటు రుణాన్ని తిరిగి చెల్లించగల సామర్థ్యం ఉందని నిరూపించే ప్రత్యామ్నాయ డాక్యుమెంట్స్ అవసరం.

ప్లే స్లిప్‌కు బదులు ఈ డాక్యుమెంట్స్.సాధారణంగా బ్యాంకులు రుణం ఇవ్వడానికి ఆదాయ రుజువు అడుగుతాయి. పే స్లిప్ లేనివారు దానికి బదులుగా ఈ ప్రత్యామ్నాయ డాక్యుమెంట్స్ చూపించాల్సి బ్యాంక్ స్టేట్‌మెంట్: గత ఆరు నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్ చాలా కీలకం. మీ ఖాతాలో డబ్బు క్రమం తప్పకుండా వస్తుండటం, సరైన లావాదేవీలు చూపగలిగితే బ్యాంకు మిమ్మల్ని విశ్వసిస్తుంది.ఐటీ రిటర్న్‌లు: గత రెండు సంవత్సరాల ఐటీ రిటర్న్‌లు సమర్పించడం బలమైన ఆదాయ రుజువుగా పరిగణిస్తారు.జీఎస్టీ వివరాలు: మీరు వ్యాపారం చేస్తుంటే మీ జీఎస్టీ వివరాలు లేదా ఇతర వ్యాపార డాక్యుమెంట్స్.అద్దె ఒప్పందం: మీకు అద్దె రూపంలో ఆదాయం వస్తుంటే ఆ అద్దె ఒప్పందం వంటి ఇతర ఆదాయ మూలాల పత్రాలు.బ్యాంకులు కోరుకునేది ఒక్కటే.. మీరు రుణాన్ని తిరిగి చెల్లించగలరా..? లేదా? అనేది.. సరైన పత్రాలతో ఆ సామర్థ్యాన్ని నిరూపించుకుంటే లోన్ ఈజీగా వస్తుంది.సిబిల్ స్కోరు చాలా ముఖ్యంపే స్లిప్ లేకుండా రుణం పొందాలనుకుంటే మీ క్రెడిట్ స్కోరు చాలా బాగా ఉండాలి.750o స్కోరు: మీ స్కోరు 750 కంటే ఎక్కువగా ఉంటే బ్యాంకులు మిమ్మల్ని బాగా నమ్ముతాయి. లోన్స్ ఈజీగా ఇస్తాయి.క్రమశిక్షణ: పాత రుణాలు లేదా క్రెడిట్ కార్డ్ బిల్లులను సకాలంలో చెల్లించడం ద్వారా మీ స్కోరును మంచిగా ఉంచుకోవచ్చు.కో అప్లికెంట్: మీ స్కోరు తక్కువగా ఉన్నట్లయితే మంచి క్రెడిట్ స్కోరు ఉన్న కుటుంబ సభ్యుడు లేదా స్నేహితుడిని కో అప్లికెంట్‌గా చేర్చుకోవడం వల్ల లోన్ లభించే అవకాశాలు పెరుగుతాయి.ఎక్కడ రుణం తీసుకోవాలి?పెద్ద బ్యాంకులు నిబంధనల విషయంలో కఠినంగా ఉంటే మీరు ఈ ప్రత్యామ్నాయాలను పరిశీలించవచ్చు.ప్రైవేట్ బ్యాంకులు: కొన్ని ప్రైవేట్ బ్యాంకులు ఫ్రీలాన్సర్‌ల కోసం ప్రత్యేక పథకాలను అందిస్తాయి.(నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు): ఈ సంస్థలు మీ లావాదేవీలు, నగదు ప్రవాహాన్ని పరిశీలించి లోన్స్ ఇస్తాయి.డిజిటల్ యాప్‌లు: కొన్ని కొత్త డిజిటల్ లెండింగ్ యాప్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి.ముఖ్య గమనిక: రుణం తీసుకునే ముందు వడ్డీ రేటు, ఈఎంఐ, ప్రాసెసింగ్ ఫీజును సరిగ్గా చెక్ చేయండి.ప్రమాదాలు కూడా ఉన్నాయిపే స్లిప్ లేని రుణాలలో కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి, వాటిని తెలుసుకోవడం తప్పనిసరి:అధిక వడ్డీ రేటు: సాధారణంగా ఇలాంటి రుణాలకు వడ్డీ రేటు కొంచెం ఎక్కువగా ఉంటుంది.పెనాల్టీలు: మీరు వాయిదా చెల్లించడం ఆలస్యం చేస్తే విధించే లేట్ ఫీజులు, జరిమానాలు అధికంగా ఉంటాయి. లోన్ అగ్రిమెంట్‌పై సంతకం చేసే ముందు అన్ని షరతులను చదవండి. ఏమైన సందేహం ఉంటే ఆర్థిక సలహాదారుడితో మాట్లాడటం ఉత్తమం. తొందరపడి నిర్ణయం తీసుకుని తర్వాత చింతించవద్దు.

# 2026లో గోల్డ్ రేట్స్ తగ్గే ఛాన్స్ ఎలాగో తెలిస్తే పండుగ చేసుకుంటారు



మన ఇండియన్ మహిళలకు బంగారంపై మక్కువ మరీ ఎక్కువే. అందుకేనేమో రిజర్వ్ బ్యాంక్ దగ్గర ఉండే గోల్డ్ నిల్వల కంటే.. భారత మహిళల దగ్గరే గోల్డ్ ఎక్కువ ఉంది. అయితే ఇప్పుడు గణనీయంగా పెరిగిన ధరలకు.. కొనాలంటేనే భయపడుతున్నారు జనాలు. మరి 2026లో గోల్డ్ రేట్స్ ఎలా ఉండబోతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. ఆసియా మార్కెట్లలో బంగారు ఆభరణాల కొనుగోళ్లు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. చైనాలో బంగారు నగలపై పన్ను మినహాయింపును తొలగించడమే దీనికి ప్రధాన కారణమని విశ్లేషకులు అంటున్నారు. దీంతో ఇకపై బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తే కచ్చితంగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఈ పన్ను భారం కారణంగా ప్రజలు బంగారు ఆభరణాలను కొనుగోలు చేయడాన్ని తగ్గించారని నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం ధరలు ఇప్పటికే భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రజలు ఆభరణాలు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపించడం లేదు. ఫలితంగా, ఆభరణాల మార్కెట్లో కస్టమర్ల నుంచి డిమాండ్ కొరవడింది. ఈ డిమాండ్ లేమి కారణంగా, రాబోయే కొత్త సంవత్సరంలో బంగారు ధరలు కొంతమేర తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.అయితే, దీనికి వ్యతిరేకంగా ఇతర దేశాల్లో బంగారం ధర మళ్లీ రికార్డులు బద్దలు కొడుతూ ముందుకు దూసుకువెళ్తున్నాయి. పసిడి ధరలు నెల రోజుల క్రితం గరిష్ట స్థాయిని తిరిగి అందుకున్నాయి. బంగారం ధరలు పెరగడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్లో జరుగుతున్న పరిణామాలే అని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా అమెరికాలో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మళ్లీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. దీంతో అమెరికా డాలర్ బలహీనపడుతుండగా.. బంగారం ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. పెట్టుబడుదారులు అధిక వడ్డీ వస్తుండటంతో ఫెడరల్ రిజర్వ్ జారీ చేసిన ట్రెజరీ బాండ్లలోపెట్టుబడులు పెడుతుంటారు. అయితే డాలర్ విలువ తగ్గే కొద్దీ. వచ్చే రాబడి తగ్గిపోతుంది. దానితో వారంతా తమ పెట్టుబడులను ట్రెజరీ బాండ్ల నుంచి ఉపసంహరించుకుని, సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు మళ్లుతారు. ఇది బంగారం డిమాండ్‌ను పెంచి, తద్వారా ధరలు పెరగడానికి దారితీస్తుంది.అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న ఈ పరిస్థితుల కారణంగానే దేశంలో బంగారం ధర పెరగడం ప్రారంభించిందని నిపుణులు పేర్కొంటున్నారు. రాబోయే కొత్త సంవత్సరం 2026లో బంగారం ధరలు పెరుగుతాయా లేక తగ్గుతాయా అనే సందేహం చాలామందిలో ఉంది. బంగారం ధరల హెచ్చుతగ్గులు ప్రధానంగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల విధానంపై ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు. ప్రస్తుతం ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందని వార్తలు వస్తుండటంతో బంగారం ధర 10 నుంచి 20 శాతం వరకు పెరిగే అవకాశం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
శుక్రవారం, డిసెంబర్ 12, 2025



## అదరగొట్టిన మాస్ మహారాజా

# రవితేజ సాంగ్




మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో అలరించబోతున్నారు. %యూ.ఎ% సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ , డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ బెల్లాబెల్లా చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ప్రోమోతో టీజ్ చేసిన తర్వాత మేకర్స్ రీసెంట్ గా అద్దం ముందు లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. భీమ్స్ సిసిరోలియ ఓ మధురమైన మెలోడియస్ ట్రాక్‌ను అందించారు. మనసును హత్తుకునే బీట్‌లు, శ్రేయా ఘోషాల్ ఆకట్టుకునే వాయిస్ కలగలిపి పాటను మరింత మ్యాజికల్ మార్చాయి. కపిల్ కపిలన్ వాయిస్ మాధుర్యాన్ని పెంచింది. ప్రేమలో ఉన్న జంటల మనసుల మాటలను చంద్రబోస్ అద్భుతంగా రాశారు. ఒకరి కోసం ఒకరు మాత్రమే ఉన్నట్టుగా వారి ప్రేమలో ప్రతి క్షణాన్ని ఆప్యాయంగా, ఆత్మీయంగా చిత్రించే పాట ఇది. అద్దం ముందు సాంగ్ హస్బెండ్%-%వైఫ్ తమ ప్రేమను వ్యక్తం చేసుకునే అద్భుతమైన మెలోడీ సాంగ్ గా అలరిస్తోంది. ఈ సాంగ్ లో విజువల్స్.. విజువల్ ఫీస్ట్ లా వున్నాయి. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో, యూరప్ అందమైన లొకేషన్ల మధ్య తెరకెక్కిన ఈ పాటలో రవితేజ%-%డింపుల్ హయాతి కెమిస్ట్రీ అదిరిపోయింది. వారి రొమాంటిక్ మోమెంట్స్, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, ప్లేఫుల్ ఇంటరాక్షన్స్ ఇవన్నీ కలిసి పాట కన్నుకపండగలా వుంది. మెలోడియస్ వోకల్స్, అద్భుతమైన సాహిత్యం, మనసు దోచే విజువల్స్.. ఈ మూడు కలిసి అద్దం ముందు సాంగ్ మనసుని హత్తుకునే ట్రాక్‌గా నిలబెట్టాయి. ఈ సినిమాకి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. కాగా భర్త మహాశయులకు విజ్ఞప్తి 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

# జిమ్ దుస్తుల్లోనే వెళ్లాలి ఈ వయసులో అవసరమా అన్నారు



ప్రగతి.. ఇప్పుడు సినిమా ఇండస్ట్రీతో పాటు దేశం మొత్తం వినిపిస్తున్న పేరు ఇది. గత రెండు మూడేళ్లుగా ప్రగతి పవర్ లిఫ్టింగ్‌లో రాణిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో పలు పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు ప్రగతి. అంతర్జాతీయ స్థాయిలోనూ ఆకట్టుకునే ప్రదర్శన చేశారు. టర్కీలో జరిగిన ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగు పతకాలు సాధించారు. తాజా గేమ్స్‌లో ఓవరాల్‌గా సిల్వర్ మెడల్ సాధించగా, డెడ్ లిఫ్ట్‌నకు గోల్డ్ మెడల్ దక్కింది. ఇక బెంచ్, స్క్వాట్ లిఫ్టింగ్‌లో మరో రెండు సిల్వర్ మెడల్స్ సాధించారు ప్రగతి. తాజాగా ప్రగతి మాట్లాడుతూ.. ఆసక్తికర విషయా లను పంచుకున్నారు. ప్రగతి మాట్లాడుతూ.. సరదాగా మొదలు పెట్టాను.. ఆ ఎనర్జీతో ఆసియా మెడల్ తెచ్చాను అన్నారు. అలాగే ఇదే ఎనర్జీకి కరెక్ట్ కేరక్టర్ పడితే ఎలా ఉంటుంది? సినిమా ఫ్యామిలీని ఆ స్టేజ్ మీద రెప్రజెంట్ చేశాననే అనుకుంటాను.. ఇక్కడ నాకు వచ్చిన ఎక్స్‌పీరియన్స్ అక్కడ ఉపయోగపడింది. తమిళంలో విలన్‌గా నటిస్తున్నాను అని తెలిపారు ప్రగతి. అదేవిధంగా ఈ వయసులో అవసరమా? అని చాలా మంది అన్నారు. జిమ్‌కి జిమ్ దుస్తుల్లోనే వెళ్లాలి.. చీరల్లో వెళ్లలేను ఎదిగిన కూతురుంది.. స్కూల్‌కి వెళ్తుంది.. ఇలాంటి టైమ్‌లో ఇన్ని మాటలు అవసరమా అనిపించింది. ఈ వయసులో అవసరమా అన్న ప్రతి ఒక్కరికీ ఇదే నా ఆన్సర్. నాకు వచ్చిన పతకాన్ని ఇండస్ట్రీలో ప్రతి లేడీకి అంకితం చేస్తున్నా.. ఇండస్ట్రీలో మహిళలు ఎంత కష్టపడతారో నాకు తెలుసు. నేను ఇండస్ట్రీని వదిలి వెళ్లలేదు. కాస్త గ్యాప్ ఇచ్చానంతే నేననుకున్న కేరక్టర్లు రాక కాస్త గ్యాప్ తీసుకున్నాను.. నా తుదిశ్వాస వరకూ నటిస్తూనే ఉంటాను. రెంట్ కట్టే స్థాయి నుంచి సొంతింటి వరకు చేరుకున్నది సినిమా వల్లనే అని తెలిపారు ప్రగతి.

# వింటేజ్ లుక్స్‌లో అదరహో



అందాల ముద్దుగుమ్మలు ప్రస్తుతం బయోపిక్‌లపై ఇంట్రస్ట్ ఎక్కువ చూపిస్తున్నారు, గ్లామర్ రోల్స్‌లో కనిపిస్తూ సందడిచేసే బ్యూటస్ ఇప్పుడు ఎక్కువగా వింటేజ్ లుక్ పైనే మక్కువ కనబరుస్తున్నారు. కాగా, అసలు ఏ హీరోయిన్స్, ఏ ఏ బయోపిక్‌లతో తమ అభిమానుల ముందుకు రానున్నారు అనే విషయాలను తెలుసుకుందాం. అందాల ముద్దుగుమ్మలు ప్రస్తుతం బయోపిక్‌లపై ఇంట్రస్ట్ ఎక్కువ చూపిస్తున్నారు, గ్లామర్ రోల్స్‌లో కనిపిస్తూ సందడిచేసే బ్యూటస్ ఇప్పుడు ఎక్కువగా వింటేజ్ లుక్ పైనే మక్కువ కనబరుస్తున్నారు. కాగా, అసలు ఏ హీరోయిన్స్, ఏ ఏ బయోపిక్‌లతో తమ అభిమానుల ముందుకు రానున్నారు అనే విషయాలను తెలుసుకుందాం. అందాల ముద్దుగుమ్మలు ప్రస్తుతం బయోపిక్‌లపై ఇంట్రస్ట్ ఎక్కువ చూపిస్తున్నారు, గ్లామర్ రోల్స్‌లో కనిపిస్తూ సందడిచేసే బ్యూటస్ ఇప్పుడు ఎక్కువగా వింటేజ్ లుక్ పైనే మక్కువ కనబరుస్తున్నారు. కాగా, అసలు ఏ హీరోయిన్స్, ఏ ఏ బయోపిక్‌లతో తమ అభిమానుల ముందుకు రానున్నారు అనే విషయాలను తెలుసుకుందాం. ఎప్పుడు గ్లామర్ రోల్స్‌లో కనిపించే అందాలు భామలు సడన్‌గా వింటేజ్ టచ్ ఇస్తే. త్వరలో అలాంటి కిక్కునే ఎక్స్‌పీరియన్స్ చేయబోతున్నారు మూవీ లవర్స్. ఈ మధ్య గ్లామర్ రోల్స్‌లో అదరగొట్టిన అందాల భామలు ఇప్పుడు బయోపిక్స్‌తో అభిమానులు ఊరిస్తున్నారు. ఎవరా బ్యూటీస్.. ఏంటి మూవీస్ హ్యావ్ ఏ లుక్. ఎప్పుడు గ్లామర్ రోల్స్‌లో కనిపించే అందాలు భామలు సడన్‌గా వింటేజ్ టచ్ ఇస్తే. త్వరలో అలాంటి కిక్కునే ఎక్స్‌పీరియన్స్ చేయబోతున్నారు మూవీ లవర్స్. ఈ మధ్య గ్లామర్ రోల్స్‌లో అదరగొట్టిన అందాల భామలు ఇప్పుడు బయోపిక్స్‌తో అభిమానులు ఊరిస్తున్నారు. ఎవరా బ్యూటీస్.. ఏంటి మూవీస్ హ్యావ్ ఏ లుక్. లీడ్ క్యారెక్టర్స్ కన్నా స్పెషల్ సాంగ్స్‌లోనే ఎక్కువగా కనిపిస్తున్న తమన్నా... ఓ ప్రస్టీజియస్ మూవీలో కీ రోల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. లెజెండరీ బాలీవుడ్ దర్శకుడు వీ శాంతారామ్ బయోపిక్‌లో ఇంపార్టెంట్ రోల్‌లో నటిస్తున్నారు. అలనాటి అందాల నటి జయశ్రీగా ఆమె తెర మీద కనిపించబోతున్నారు. లీడ్ క్యారెక్టర్స్ కన్నా స్పెషల్ సాంగ్స్‌లోనే ఎక్కువగా కనిపిస్తున్న తమన్నా... ఓ ప్రస్టీజియస్ మూవీలో కీ రోల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. లెజెండరీ బాలీవుడ్ దర్శకుడు వీ శాంతారామ్ బయోపిక్‌లో ఇంపార్టెంట్ రోల్‌లో నటిస్తున్నారు. అలనాటి అందాల నటి జయశ్రీగా ఆమె తెర మీద కనిపించబోతున్నారు. క్రేజీ బ్యూటీ కియారా కూడా ఇంట్రస్టింగ్ బయోపిక్‌కు సిద్ధమవుతున్నారు. ప్రజెంట్ మెటర్నిటీ బ్రేక్‌లో ఉన్న ఈ బ్యూటీ త్వరలో కెమెగా ముందుకు వచ్చేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. లెజెండరీ హీరోయిన్ మీనా కుమారి బయోపిక్‌లో టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు కియారా. క్రేజీ బ్యూటీ కియారా కూడా ఇంట్రస్టింగ్ బయోపిక్‌కు సిద్ధమవుతున్నారు. ప్రజెంట్ మెటర్నిటీ బ్రేక్‌లో ఉన్న ఈ బ్యూటీ త్వరలో కెమెగా ముందుకు వచ్చేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. లెజెండరీ హీరోయిన్ మీనా కుమారి బయోపిక్‌లో టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు కియారా. మరో నార్త్ బ్యూటీ శ్రద్ధా కపూర్ కూడా బయోపిక్ మూవీలో నటించేందుకు రెడీ అవుతున్నారు. మరాఠీ కళాకారిణి విఠాబాయి పాత్రలో నటించేందుకు ట్రైనింగ్ తీసుకుంటున్నారు శ్రద్ధా. గ్లామరస్ హీరోయిన్స్ అంతా ఒకేసారి వింటేజ్ టర్న్ తీసుకోవటం ఇండస్ట్రీ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది. మరో నార్త్ బ్యూటీ శ్రద్ధా కపూర్ కూడా బయోపిక్ మూవీలో నటించేందుకు రెడీ అవుతున్నారు. మరాఠీ కళాకారిణి విఠాబాయి పాత్రలో నటించేందుకు ట్రైనింగ్ తీసుకుంటున్నారు శ్రద్ధా. గ్లామరస్ హీరోయిన్స్ అంతా ఒకేసారి వింటేజ్ టర్న్ తీసుకోవటం ఇండస్ట్రీ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది.

## స్వదేశీ దుస్తుల్లో ఆదితి రావు హైదరీ



బ్యూటీ అదితి రావు హైదరీ తన క్యూట్‌నెస్‌తో ఆకట్టుకుంటుంది. స్వదేశీ దుస్తుల్లో అందంగా తన గ్లామర్‌తో కట్టిపడేస్తుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరీ ఈ బ్యూటీ ఫొటోస్ పై మీరు కూడా ఓ లుక్ వేయండి. అందాల ముద్దుగుమ్మ అదితి రావు హైదరీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ ముద్దుగుమ్మ తెలుగు, తమిళ్ భాషల్లో చాలా సినిమాల్లో నటించి తన కంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ప్రజాపతి అనే మలయాళ సినిమాతో హీరోయిన్‌గ పరిచయం అయిన ఈ ముద్దుగుమ్మ మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత సమ్మోహనం మూవీతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచేసింది. ఈ మూవీలో ఈ అమ్మడు అందానికి ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. అందాల ముద్దుగుమ్మ అదితి రావు హైదరీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ ముద్దుగుమ్మ తెలుగు, తమిళ్ భాషల్లో చాలా సినిమాల్లో నటించి తన కంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ప్రజాపతి అనే మలయాళ సినిమాతో హీరోయిన్‌గ పరిచయం అయిన ఈ ముద్దుగుమ్మ మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత సమ్మోహనం మూవీతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచేసింది. ఈ మూవీలో ఈ అమ్మడు అందానికి ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. తర్వాత బాలీవుడ్‌లో కూడా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. కానీ ఈ బ్యూటీ మాత్రం స్టార్ హీరోయిన్‌గా అక్కడ తన మార్క్ చూపెట్టలేకపోయింది. తర్వాత టాలీవుడ్, మాలీవుడ్, కోలీవుడ్‌లోకి అడుగు పెట్టి చాలా సినిమాల్లో నటించింది. తర్వాత బాలీవుడ్‌లో కూడా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. కానీ ఈ బ్యూటీ మాత్రం స్టార్ హీరోయిన్‌గా అక్కడ తన మార్క్ చూపెట్టలేకపోయింది. తర్వాత టాలీవుడ్, మాలీవుడ్, కోలీవుడ్‌లోకి అడుగు పెట్టి చాలా సినిమాల్లో నటించింది. ముఖ్యంగా తెలుగులో అంతరిక్షం, వి, చెలియా , సమ్మోహనం , ది గర్ల్ ఆన్ ది ట్రైన్, మహా సముద్రం వంటి సినిమాల్లో నటించి, మెప్పించింది. కానీ ఈ సినిమాలు అంతగా గుర్తింపు తీసుకరాలేకపోయాయి. ముఖ్యంగా తెలుగులో అంతరిక్షం, వి, చెలియా , సమ్మోహనం , ది గర్ల్ ఆన్ ది ట్రైన్, మహా సముద్రం వంటి సినిమాల్లో నటించి, మెప్పించింది. కానీ ఈ సినిమాలు అంతగా గుర్తింపు తీసుకరాలేకపోయాయి. ఇక ఈ అమ్మడు ఈ మధ్య నటుడు సిద్ధార్థ్‌ను రెండో వివాహం చేసుకుంది. అతి కొద్ది మంది సన్నిహితుల మధ్య ఆలయంలో వీరి వివాహం జరిగింది. వివాహం తర్వాత ఈ అమ్మడు సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఇక ఈ అమ్మడు ఈ మధ్య నటుడు సిద్ధార్థ్‌ను రెండో వివాహం చేసుకుంది. అతి కొద్ది మంది సన్నిహితుల మధ్య ఆలయంలో వీరి వివాహం జరిగింది. వివాహం తర్వాత ఈ అమ్మడు సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. అంతే కాకుండా ఈ చిన్నది , ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ చిన్నది స్వదేశీ దుస్తుల్లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అంతే కాకుండా ఈ చిన్నది , ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, తన గ్లామర్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ చిన్నది స్వదేశీ దుస్తుల్లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంది. ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి

# సింహం గర్జిస్తుంది 'మోగ్లీ' సినిమా న్యూ రిలీజ్ డేట్ వచ్చేసింది.

# మీరు తప్ప ఇక్కడ నాకు ఎవరు లేరు కన్నీళ్లు పెట్టుకున్న సుమన్ శెట్టి



బిగ్ బాస్ సీజన్ 9కు ఎండ్ కార్డు పడనుంది.. రెండు వారాల్లో బిగ్ బాస్ సీజన్ 9 పూర్తి కానుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి డబుల్ అయ్యింది. ఈవారం డబుల్ ఎలిమినేషన్ ఉండే అవకాశం ఉంది. గతవారం హౌస్ నుంచి సంజన, సుమన్ శెట్టి ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేస్తారని అనుకున్నారు కానీ ఊహించని విధంగా రీతూ చౌదరి ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చింది. ఇక ఇప్పుడు సెకండ్ ఫైనలిస్ట్ కోసం టాస్క్ లు ఇస్తున్నాడు బిగ్ బాస్. ఇప్పటికే కళ్యాణ్ ఫస్ట్ ఫైనలిస్ట్ అయ్యాడు. ఇక సెకండ్ ఫైనలిస్ట్ కోసం రకరకాల టాస్క్ లు ఇస్తున్నాడు బిగ్ బాస్. ఈ మేరకు హౌస్ మేట్స్ కు కొన్ని పాయింట్స్, కొంత స్కోర్ ఇచ్చాడు. తాజాగా నేటి ఎపిసోడ్ కు సంబంధించిన ప్రోమోను విడుదల చేశారు. ఈ ప్రోమో చాలా ఎమోషనల్ గా సాగింది. ఈ వీడియోలో సుమన్ శెట్టి, భరణి, సంజన ఎమోషనల్ అయ్యారు. హౌస్ లో ఉన్నవారిలో సుమన్ శెట్టి దగ్గర తక్కువ పాయింట్స్ ఉండటంతో ఆయనను తర్వాతి పోటీ నుంచి తప్పించాడు బిగ్ బాస్. అయితే తన దగ్గరున్న పాయింట్స్ లో సగం హౌస్ లో ఒకరికి ఇచ్చే అవకాశం కల్పించాడు బిగ్ బాస్. దాంతో సుమన్ శెట్టి ఎమోషనల్ అయ్యాడు. పోటీ నుంచి తప్పుకోవడంతో సుమన్ కన్నీళు పెట్టుకున్నాడు. ఆతర్వాత భరణి దగ్గరకు వెళ్లి.. నాకు మీరు తప్ప ఇక్కడ ఎవరు లేరు అంటూ భరణితో చెప్తూ ఎమోషనల్ అయ్యాడు సుమన్ శెట్టి. సుమన్ మాటలు విన్న భరణి కూడా కన్నీళ్లు పెట్టుకున్నాడు. అయితేపెయింట్ నీ పాయింట్స్ నాతో పాటు మరొకరికి కూడా ఉపయోగపడతాయి ఎవరు అని భరణి అడగ్గా సంజన అని చెప్పాడు సుమన్. దాంతో సంజనకు ఇచ్చేయమని చెప్పాడు భరణి. దాంతో సుమన్ వెళ్లి సంజన గారు నా పాయింట్స్ మీకు ఇద్దమనుకుంటున్నా అని చెప్పగానే సంజన బోరుమంది. నాకు ఎవరినైనా అడగాలంటే మొహమాటం.. అంటూ కన్నీళ్లు పెట్టుకుంది. ఫైనల్ గా సంజనకు ఇచ్చాడు సుమన్. ఆతర్వాత మిగిలిన వారికి టాస్క్ ఇచ్చాడు.. ఇది జోక్ కాదు అనే టాస్క్ పెట్టాడు బిగ్ బాస్. ఈ టాస్క్ కు భరణి సంచలక్ గా ఉన్నాడు



అన్నీ సవ్యంగా జరిగి ఉంటే శుక్రవారం (డిసెంబర్ 12) మోగ్లీ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేది. అయితే అదే తేదీకి అఖండ 2 వస్తుండడంతో మోగ్లీ సినిమా వాయిదా వేయక తప్పలేదు. కలర్ ఫొటో దర్శకుడు సందీప్ రాజ్ తెరకక్కించిన ఈ మూవీలో సుమ కుమారుడు రోషన్ కనకాల హీరోగా నటించాడు. యంగ్ హీరో రోషన్ కనకాల రెండవ చిత్రం మోగ్లీ 2025 రిలీజ్ కు రెడీ అవుతోంది. జాతీయ అవార్డు గ్రహీత సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రం ఇప్పటికే టీజర్, పాటలు, ట్రైలర్‌తో స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ చిత్రం డిసెంబర్ 12న విడుదల కావాల్సి ఉండగా, డిసెంబర్ 13కి వాయిదా వేశారు, అయితే ప్రీమియర్లు 12న ప్రారంభమవుతాయి. ప్రీమియర్ టాక్ సినిమాకు మరింత బెనిఫిట్ కానుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ ఛీర్ ఫుల్ గా కనిపించగా, బండి సరోజ్ కుమార్ ఇంటెన్స్ అవాతర్ లో కనిపించారు. లీడ్ పెయిర్ మోడరన్ రాముడు%-%సీతల్లా చూపుతూ తమ ప్రేమకోసం పోరాటం చేసే జంటగా చిత్రీకరించారు. సరోజ్, రావణుడిని పోలిన ప్రతినాయకుడి పాత్ర. కథ ఈ మూడు పాత్రల మధ్య డైనమిక్ చుట్టూ తిరుగుతుంది. రోషన్ కనకాల ఈ చిత్రం కోసం పూర్తిగా మేకోవర్ అయ్యారు. మనసు హత్తుకునే ప్రేమకథతో నిండిన ఇంటెన్స్ డ్రామాగా ఉంటుందని హామీ ఇచ్చే అద్భుతమైన యాక్షన్ స్టంట్స్ ఉండబోతున్నాయి. హర్ష చెముడు కీలక సహాయక పాత్రను పోషిస్తున్నాడు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని రామ మారుతి ఎం, సంగీతం కాల భైరవ. ఎడిటింగ్ కోదాటి పవన్ కళ్యాణ్, ప్రొడక్షన్ డిజైన్ కిరణ్ మామిడి, యాక్షన్ కొరియోగ్రఫీ నటరాజ్ మాదిగొండ. థియేటర్లలో ప్రేమ, యాక్షన్ డ్రామాను చూడటానికి ఇంకా మూడు రోజులు మాత్రమే ఉన్నాయి

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com